SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరము గ్యారంటీతో ● ఫోన్ 3347-గ్రామ్. TEXMOTOR
టెక్స్‌మో ఇండస్ట్రీస్ (ఇం) కోయంబత్తూరు

ఆంధ్రపత్రిక

FOUNDED. DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఉదయం * విజయవాడ ఆదివారం 24-10-1971 Regd. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 199 8 పుటలు 18 పైసలు

ప్రస్తుతప్రమాదస్థితిలో స్వాతంత్ర్యం, సమగ్రతల రక్షణకు సమైక్యంగా వుండాలి

దేశ ప్రజలకు, రాజకీయ పక్షాలకు ప్రధాని విజ్ఞప్తి

సైన్యంతోపాటు ప్రజానీకం యావత్తూ అప్రమత్తంగా వుండాలని శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరిక

యదార్థ పరిస్థితి వివరించడానికే తాను విదేశాలకు వెడుతున్నట్టు ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 23 :

దేశం యిప్పుడు ప్రమాద పరిస్థితిని ఎదుర్కొంటున్నదని, ఈ క్లిష్ట సమయంలో దేశ స్వాతంత్ర్య సమగ్రతల పరిరక్షణకు ప్రజలు సమైక్యంగావుండి కలిసికట్టుగా కృషిచేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటిరాత్రి భారత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

దేశ స్వాతంత్ర్యాన్ని, సమైక్యతను పరిరక్షించటానికి ప్రజలంతా ఒకే తాటి పై నిలబడి కలిసికట్టుగా వుండాలి దేశంలో ఉత్పత్తి పెంపునకు వ్యవసాయదారులు కార్మికులు, ఉద్యోగులు తమ శక్తినంతా కేంద్రీకరించి కృషి చేయాలి వ్యాపారస్తులకు యీ తరుణంలో ఒక పెద్ద బాధ్యత వున్నది గడ్డు పరిస్థితిని ఆసరాగా తీసుకుని వారు వ్యవహారాన్నకు ప్రయత్నం చేయరాదు. ధరలను సహేతుకమైన స్థాయిలో వుంచే బాధ్యత వారి పై వున్నది అని ప్రధాని తమ ప్రసంగంలో అన్నారు.

దేశం యిప్పుడు ప్రమాదం ఎదుర్కొంటున్నందున తాము విదేశ పర్యటనకు కొంత ఆందోళనతోనే యుంటిరామని ప్రధాని చెబుతూ, ప్రస్తుత పరిస్థితులలో వివిధ దేశాల నాయకులను కలుసుకుని, చర్చలు జరిపి, వారికి యదార్థ పరిస్థితి వివరించటం అవసరమనే అభిప్రాయంతోనే తాము యీ పర్యటనకు బయలుదేరినట్లు శ్రీమతిఇందిరా గాంధి వివరించారు.

నిర్ణీత కార్యక్రమం ప్రకారం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రేపు ఉదయం ఢిల్లీ నుండి విదేశాల పర్యటనకు బయలుదేరుతున్నారు.

ప్రభుత్వం ఎదుర్కొంటున్న యీ క్లిష్ట పరిస్థితి విషయంలో ప్రజలందరు సమైక్యంగా ప్రభుత్వానికి మద్దతు యివ్వగలరనే విశ్వాసంతోనే తాము పర్యటనకు బయలుదేరినట్లు ప్రధాని తమ ప్రసంగంలో అన్నారు.

తమ సిద్ధాంతాలు ఏవైనప్పటికి సమైక్యతతో ప్రభుత్వానికి మద్దతు యివ్వవలసిందిగా వివిధ రాజకీయ పార్టీలకు ప్రధాని విజ్ఞప్తి చేశారు.

గత కొద్ది నెలలుగా సవాళ్ళను ధృఢ నిశ్చయంతో, ధైర్యంతో ఎదుర్కొన్నట్లే యికపై ఎదురయే ప్రమాదాలను కూడా ప్రజలు ధైర్యంతో, హుందాతనంతో ఆత్మ నిగ్రహంతో ప్రజలు ఎదుర్కొనగలరనే విశ్వాసాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.

ఈ క్లిష్ట పరిస్థితిలో దేశ విధులను పాటుపు చేయాలని, ఉత్పత్తి పెంచటానికి అన్ని ప్రయత్నాలు జరుగాలని కూడా ఆవిడ విజ్ఞప్తి చేశారు కార్మికులు, యజమానులు వ్యవసాయదారులు ఉత్పత్తి పెంచాలి అందరు పాటుపు చేయాలి ఎవరు వదంతులను నమ్మరాదు. పాత తత్వాన్ని నిరోధించాలి అని ప్రధాని ఉద్బోధించారు.

దేశం యిప్పుడు శరణార్థుల వలసలను యుద్ధంతోను ఎదుర్కొంటున్నట్లుగా, సరిహద్దులో క్లిష్ట పరిస్థితి ఎదుర్కొంటున్నట్లుగా భూములు లేని వారికి పథకం చేపట్టాల్సిన కార్యక్రమం నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించే కార్యక్రమం కూడా ఎదుర్కొంటున్నట్లు

(మిగతా 2 వ పేజీలో)

భారత ఉప ఖండంలో వర్తమాన పరిస్థితి

ప్రధాని ఇందిరాగాంధితో శ్రీ పిర్యుబిన్ చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 23. సోవియట్ ఉపవిదేశాంగమంత్రి శ్రీ నికొలాయ్‌పిర్యుబిన్ నేడు ఇక్కడ భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో సమావేశమైనారు భారత్—పాకిస్తాన్ ఉప ఖండంలో వర్తమానపరిస్థితి గురించి వారిరువురూ ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలియజేసుకొన్నారు

ఈ చర్చలు గంటకు పైగా జరిగాయి. ఆ తరువాత శ్రీ పిర్యుబిన్ భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను కలుసుకొన్నారు.



చెరుకు ధర

న్యాయ రేటు

న్యూఢిల్లీ, అక్టోబరు 23 చెరుకు ధరలను 1971-72 సీజన్‌లో కూడా ఇప్పుడున్న చట్టబద్ధమైన కనీస ధరల స్థాయిలోనే వుంచాలని కేంద్రమంత్రివర్గం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈ ధరలను పెంచాలని రైతులు, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కోరుతున్నాయి. ఇలా పెంచినప్పుడు, చెరుకు పంట విస్తీర్ణం తగ్గగలదని, దాని ప్రభావం చక్కెర ఉత్పత్తి మీద కనిపించగలదని వీరు హెచ్చరిస్తున్నారు.

దానిపై నేడు కేంద్ర ప్రభుత్వంలో జరిగిన ఉన్నతస్థాయి సమాలోచనలో చెరుకు ధరను స్వల్పంగా పెంచడానికి కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి సమ్మతము వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు.

అయితే ధరల స్థాయిని నిలబెట్టవలసిన పరిస్థితుల దృష్ట్యా, ఇప్పుడున్న ధరనే అమలు జరపాలన్న మూలాభిప్రాయానికి చివరకు వచ్చినట్లు తెలుస్తున్నది.

మన శక్తిని శత్రువు గుర్తించే విధంగా రక్షణ సన్నద్ధత

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఉద్ఘాటన: ముందుగా మనం దాడి చేయబోమని ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 23—కావాలనుకుంటే మనం మనశక్తిని చూపించగల మన్న సంగతిని శత్రువు గుర్తించేవిధంగా మనం సన్నద్ధం కావాలని రాష్ట్రపతి శ్రీ వి వి గిరి నేడిక్కడ పేర్కొన్నారు

జాతీయ రక్షణ కళాశాలలో కర్నల్ అంతకు మించిన హోదాగల సైనికాధికారులను ఉద్దేశించి శ్రీ గిరి ప్రసంగిస్తూ, మనం ఎన్నటికీ ముందుగా దాడికి దిగబోమని,అయితే పాకిస్తానీ బెదరింపుల మూలంగా ఎదురయ్యే విపత్కర పరిస్థితులను ఎదుర్కొనడానికిమనం సమాయత్తమై ఉండడం చాలా అవసరమని అన్నారు

1960లో ఈ కళాశాలను స్థాపించిన తర్వాత భారత రాష్ట్రపతి ఈ కళాశాలను సందర్శించడం ఇదే మొదటిసారి

బ్రిటన్, ఇరాక్, ఘనాలకు చెందిన వారితో సహా 40 మంది అధికారులు ఇక్కడ గత జనవరిలో ప్రారంభమయిన కోర్సులో శిక్షణ పొందుతున్నారు.

శరణార్థులకు తోడ్పడడం ప్రపంచ సంస్థ బాధ్యత

న్యూఢిల్లీ, అక్టోబరు 23—బంగ్లాదేశ్ శరణార్థులు తమ మాతృభూమికి స్వేచ్ఛతో, భద్రత భావంతో తిరిగి వెళ్లడంలో పాటుపడే బాధ్యత ప్రపంచ రాజ్యాలపైన, ఐక్యరాజ్యసమితిపైనా ఉన్నదని రాష్ట్రపతి శ్రీ గిరి నేడిక్కడ అన్నారు

శరణార్థులు తమ న్యాయమయిన హక్కులను సాధించుకోవడంలో కూడ సమితి వారికి సహాయ పడాలని ఆయన అన్నారు.

సమితి దినోత్సవం సందర్భంగ శ్రీ గిరి ఒక సందేశాన్ని ఇస్తూ సమితి ఎదుర్కొనే అగ్ని పరీక్షలలో ఇది ఖచ్చితంగా ఒకటని అన్నారు

అడహాక్ కమిటి ఏర్పాటు వాయిదా?

ప్రధాని విదేశీ పర్యటననుంచి తిరిగి వచ్చేంతవరకు

న్యూఢిల్లీ, అక్టోబరు 23 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ తాత్కాలిక సంఘం ఏర్పాటు, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి విదేశ పర్యటనమంచితిరిగి వచ్చేలోపుగా జరగకపోవచ్చు

తాత్కాలిక సంఘం అధ్యక్ష పదవి, పథకం స్వరూప స్వభావాల విషయంలో ఇంకా అవగాహన్యత్యాసాలు వున్న ఇబ్బందుల గురించి శ్రీమతి ఇందిరాగాంధి నేటి రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావుతో చర్చించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యతో ఈ వ్యవహారం గురించి మరి కొంత చర్చించి రానున్న రెండు మూడు రోజుల్లో చిక్కులను పరిష్కరించ వీలవుతుందేమో చూడవలసిందిగా శ్రీమతి గాంధి శ్రీ రావును కోరినట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలిసింది శ్రీ నరసింహారావు నేటి మధ్యాహ్నం శ్రీ సంజీవయ్యను కొద్ది సేపు కలుసుకొన్నారు ఆ తర్వాత కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్‌తో మరీర్గమయిన సంభాషణలు జరిపారు. ఆయన రేపు కూడాఇక్కడే

(మిగతా 4 వ కాలంలో)

భారతీయ గ్రామాలపై పాక్ సైనికుల కాల్పులు

సరిహద్దు భద్రతాదళం ఎదురు కాల్పులలో 11 మంది పాకిస్తాన్ సైనికుల హతం

కృష్ణనగర్, అక్టోబరు 23— పాకిస్తానీ సైనికులు నేడు ఎలాంటి కవ్వింపు లేకుండానే నాడియా జిల్లాలోని మూడు సరిహద్దు గ్రామాలపై మధ్యరకం మరణాయుధాలతో కాల్పులకు జరిపారు

ఇక్కడకు వరుసగా 100 కిలో మీటర్లు, 50 కిలోమీటర్లు 35 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఖికర్‌పూర్, బేటాయ్, గేడ్‌లపై ఈ కాల్పులు జరిగాయి

భారత సరిహద్దు భద్రతా దళం వారు ఎదురు కాల్పులు జరిపి 11 మంది పాక్ సైనికులను హతమార్చారు భారత పక్షాన ఎలాంటి నష్టం జరుగలేదు

హిలీపై కాల్పులు కొనసాగింపు

కలకత్తా, అక్టోబరు 23— పాకిస్తానీ సైనికులు శుక్రవారమదినాజపూర్‌లోని హిలీ గ్రామంపై గుండ్ల వర్షం కురిపించడాన్ని నేడు కూడా కొనసాగించారని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడ విలేకరులకు తెలియ జేశారు.

ఈ కాల్పుల దృష్ట్యా కూచ్ బిహార్ జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలలో మకాం చేస్తున్న బంగ్లాదేశ్ శరణార్థులను లోతట్టు ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఆయన తెలియ జేశారు

ఆగర్తలాకు 20 కిలో మీటర్ల దూరంలో ఉన్న బిసాల్‌మర్ పోలీసు స్టేషన్ ప్రాంతంలోని కె నాబగన్, తదితర గ్రామాలపై పాకిస్తానీ సైనికులు నేడు పెద్ద ఎత్తున గుండ్ల వర్షం కురిపించినప్పుడు కనీసం 20 మంది భారతీయులు గాయపడ్డారు

విప్లవ కమ్యూనిస్టుల కుట్ర కేసు విచారించే న్యాయస్థానంలో ఇరువర్గాల ముద్దాయిల కొట్లాట

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 23 : విప్లవ కమ్యూనిస్టులుగా చెప్పబడువారిపై ప్రత్యేక న్యాయస్థానంలో నేటి ఉదయం రెండు వర్గాలకు చెందిన నిందితుల మధ్య తీవ్రమైన కొట్లాట జరిగింది.

విచారణ ప్రారంభం గావడానికి కొన్ని నిమిషాలకు ముందు జరిగిన ఈ కొట్లాటలో ఇరువర్గాలవారు ముసి యుద్ధం జరుపుకోవడం ఒకరిపై మరొకరు పాదరక్షలు ప్రయోగించుకోడం అసభ్యకరమైన భాషలో నిందించుకొనడం జరిగింది.

ఈ రెండువర్గాల నిందితులలో ఒకవర్గం వారు వారంగల్ జిల్లాకు చెందిన పక్షానికి మరొక వర్గంవారు శ్రీ తరిమెల నాగిరెడ్డి పక్షానికి చెందినవారని తెలుస్తున్నది.

పదహేను నిముషాలకు పైగా జరిగిన ఈ ఘర్షణవలన న్యాయ స్థానంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితిని న్యాయస్థానం బయట ఉన్న పోలీసు అధికారులు వెంటనే సమయస్ఫూర్తితో అదుపులోకి తెచ్చారు.

పక్షాలకు వర్గానికి చెందిన వాడుగా చెప్పుకుంటున్న శ్రీ కె. పాండురంగారావు అనే ముద్దాయికి, శ్రీ నాగిరెడ్డి పక్షానికి చెందిన శ్రీ కె మోహనరెడ్డి అనే మరొక ముద్దాయికి మధ్య మొదట జరిగిన వాగ్యుద్ధం ఈ ఘర్షణకు దారి తీసిందని నిందితుల వెంట ఉండే పోలీస అధికారి శ్రీ గోవిందరావు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలియ జేశారు న్యాయస్థానం ప్రాంగణంలోకి శ్రీ నాగిరెడ్డి

(మిగతా 4 వ పేజీలో)

ద్వితీయ ఆంధ్రరాష్ట్ర ఎడ్ల పందెములు
శ్రీ దిగులూరి పిచ్చయ్య మెమోరియల్, కృష్ణాజిల్లా,
దివితాలూకా, మంత్రిపాలెంలో
1972 మార్చిలో జరుపబడును కావున రైతు సోదరులెల్లరు విరివిగా పాల్గొని కార్యక్రమము జయప్రదము చేయ కోరుచున్నాము తేదీ, కొలతలు, బరువులు మిగతా వివరములు త్వరలో ప్రకటించబడును
ఇట్లు,
ఆహ్వాన సంఘ కమిటీ,
శ్రీ దిగులూరి దశరథరామయ్య (ప్రెసిడెంట్)
శ్రీ దిగులూరి కృష్ణమూర్తి (శెక్రటరీ)
శ్రీ దోపేపూడి చిన్నపేంకటసుబ్బయ్య (దత్తు)(ఆర్గనైజర్)

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ సంఘం రద్దు: అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

(6 వ కాలం తరువాయి)

పుంటారు పై నాయకులను ఇదర్ని తిరిగి కలుసుకుంటారు

తాత్కాలిక సంఘం అధ్యక్ష పదవిని ఏ ప్రాంతం వారికి ఇవ్వాలన్నది పెద్ద సమస్యగా వున్నది. ముఖ్యమంత్రి తెలంగాణాకు ఉప ముఖ్యంత్రి రాయలసీమకు చెందినవారయి నందువల్ల ప్రదేశ్ కాంగ్రెస్ తాత్కాలిక సంఘం అధ్యక్ష పదవి తమలో ఒకరికి రావాలని కోస్తా ప్రాంతం రాజకీయ చేతులు కోరుతున్నారు అయితే కాంగ్రెస్‌లోకితమ పునః ప్రవేశం జరిగినప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఈ పదవి తెలంగాణా వారికే చెందాలని సమాజ్ తెలంగాణా ప్రజాసమితి నాయకులు కోరుతున్నారు.

తాత్కాలిక సంఘంలోను, ముఖ్యంగా ఎన్నికల సంఘంలో మాజీ ప్రజాసమితికి ప్రాతినిధ్యం పరిమాణం సమస్య కూడా ఒకటి అంతిమ్ఛితంగా వుండి పోయింది.

ఎత్తిలోనా, అక్టోబరు 23 భారతజట్టు పాకిస్తాన్ కీర్తా జట్టును 2-1 గోలుతో ఓడించి ప్రెంచ్ కప్ హాకీ పోటీలో తృతీయ స్థానాన్ని గెలుచుకున్నది.

న్యూఢిల్లీ, అక్టోబరు 23 మధ్యప్రదేశ్ నాయకుల మధ్య కొన్ని నెలలుగా కొనసాగిన తగవులు చివరకి సమసిపోయాయి తమ విభేదాలు నిమ్మరించి రాష్ట్రంలో పార్టీ తాత్కాలిక సంఘం ఏర్పాటుకు అంగీకరించిన ఫలితంగా మాజీ మంత్రి శ్రీ శంకర్‌లాల్‌తివారీ నాయకత్వాన 59 మందితో కూడిన తాత్కాలిక సంఘం నేడు ఏర్పాటు అయింది

ఇది గాక 18 మందితో పార్టీ ఎన్నికల సంఘం కూడా ఏర్పాటు అయింది. శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికల సమన్వయ కర్త శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ యీ ఎన్నికల సంఘాన్ని ప్రకటించారు.

రాష్ట్రంలో శ్రీ డి పి మిశ్రా వర్గం లోను, ముఖ్యమంత్రి శ్రీ శుక్లా వర్గంలోను గల ముఖ్య నాయకులందరికీ యీ సంఘాలలో చోటులోనో ఒక దానిలో ప్రాధాన్యత లభించింది

రాష్ట్ర పార్టీ ఎన్నికల సంఘంలో శ్రీ డి పి మిశ్రా పేరు లేదు అయినప్పటికీ ఆయన కొత్త కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డులోను, కేంద్ర ఎన్నికల సంఘంలోను సభ్యుడు పార్టీ టికెట్లు యిచ్చేటటి అధికారం యీ కేంద్ర ఎన్నికల సంఘానికే వున్నది.

పార్టీ సమైక్యత కొరకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శుక్లా తమ మంత్రివర్గంలో కొన్ని మార్పులు చేయాలని కూడా నిర్ణయించారు. శ్రీ మిశ్రాతో సంప్రతించిఆయన యీ మార్పులు చేస్తారు

రాష్ట్రంలో తాత్కాలిక సంఘం ఏర్పాటు వలన ముఖ్యమంత్రి నీతి మారుగు అయినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

వైద్య విద్యార్థులకు ప్రభుత్వం కొత్త షరతు

న్యూఢిల్లీ, అక్టోబరు 23 —వైద్య కళాశాలల్లో ప్రవేశాన్ని కోరే విద్యార్థులు తాము పట్టాపుచ్చుకున్న తర్వాత గ్రామీణ ప్రాంతాలలో విధిగా పని చేస్తామనే పూచీ కత్తును ఇవ్వవలసి ఉంటుంది.

కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి శ్రీ చటోపాధ్యాయ నేడు తమమంత్రిత్వశాఖకు చెందిన ఎం పి ల సెలెక్ట్ సంఘం సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు.

పాక్‌కు ఇరాన్ సైన్యాధిపతి రాక

రావల్పిండి, అక్టోబర్23 ఇరాన్ సైనిక దళాల ప్రధానాధికారి బ్రిగేడియర్ జనరల్ విజ్ఞులల్లానలి నేడు యిచ్చటకు వచ్చారు ఆయన పాకిస్తాన్‌లో 10 రోజులపాటు పర్యటించనున్నారు.

బీహారులో కొత్తగా ఇద్దరు మంత్రులు

పాట్నా, అక్టోబరు 23—బీహారు మంత్రి వర్గ విస్తరణ జరుగుతోంది పి ఎస్ పి కి చెందిన ఇద్దరు మంత్రులు రేపు ప్రమాణ స్వీకారం చేస్తారని ముఖ్యమంత్రి శ్రీ భోలా పాస్వాన్‌శాస్త్రి నేడిక్కడ తెలియ జేశారు.

అక్టోబర్ 29 విడుదల!
ఎమ్మెనిటర్ మూవీస్ వారి
చలాకీరాణి కిలాడీరాజు
దర్శకత్వం: విజయ్
సంగీతం: సత్యం
పూర్ణా
లిబర్టీ

పాక్ సాంతప్యవహారాల్లో భారతదేశం జోక్యం

యాహ్యాఖాన్ ఆరోపణ: కాశ్మీరు ప్రజల స్వయం నిర్ణయహక్కు భారత్ తిరస్కరిస్తున్నట్లు విమర్శ

ఇస్లామాబాద్, అక్టోబరు 23— పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో భారత్ జోక్యం చేసుకుంటున్నదని పాక్ అధ్యక్షుడు జనరల్ యాహ్యాఖాన్ నేడు ఆరోపించారు కాశ్మీరు ప్రజలకు స్వయం నిర్ణయ హక్కును భారత్ తిరస్కరిస్తున్నట్లు తాము లాహిరకు చేసిన ఆరోపణనే నేడు ఆయన పునరుద్ఘాటించారు.

రేపు జరిగే ఐక్యరాజ్యసమితి దినోత్సవాల సందర్భంగా జనరల్ ఖాన్ ఒక సందేశం పంపుతూ భారత్ వంటి దేశాలు సమితిమూత్రాలను అమలపరించక పోవటంచేత అంతర్జాతీయ శాంతికి భద్రతకు ముప్పు వాటిల్లినట్లు పేర్కొన్నారు.

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) For Special & Departmental Tests — Summaries & Previous Years' Questions/Answers available. Prospectus Free Apply Account Test Institute, Post Box 760, Madras-8.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ — ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయుచుమనగా రాజంపేట డివిజనును సందర్శించిన 'టూరిస్ట్' అముల యొక్క జాబితా 1971—72 కి గాను బహిరంగముగా రాజంపేట డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసు నందు 26—11—71 న తారీకు నుండి 11 గం. లకు జిల్లా ఫారెస్ట్ ఆఫీసరు వారిచే వేలము నొయబడును. వివరములకు జిల్లా ఫారెస్ట్ ఆఫీసరు, రాజంపేట వారిని గాని లేదా రాజంపేట, చిట్వేలి, కోడూరు, రాజంపేట మరియు సానిపాయి రేంజ ఆఫీసర్లను వేలలోగాని, పోస్టు ద్వారాగాని సంప్రదించవలెను.

(సం) టి. వి. రంగరాజన్,
డిస్ట్రిక్టు ఫారెస్ట్ ఆఫీసరు,
రాజంపేట.

విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్
టెండరు నోటీసు

*1971—72 సంవత్సరమునకు పోర్టు ప్రాంతమందు అనేకరకములైన ఇంజనీరింగు సామాగ్రియొక్క అవసరము కలిగిన కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలుచేసిన టెండర్లను కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ: రు.66,620. నదరు టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి 20—10—1971 తేది సా. 3—00 గంటలవరకు అందుకొనబడి అదే రోజు సా. 3—05 గంటలకు టెండరు కమిటీవారిచే పోయరయినట్లైన అనుభవం కలిగిన కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలుచేసిన టెండర్లు

సమితిలో తైవాన్ స్థానే చైనాకు సభ్యత్వం

సర్వప్రతినిధి సభలో భారత్ర ప్రకటన

న్యూయార్క్, అక్టోబరు 23 : ఐక్యరాజ్య సమితిలోకి చైనా ప్రవేశించాలని మాత్రమేగాక తమ రెండుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడాలని కూడా ఎదురు చూస్తున్నామని విశ్వ సర్వ ప్రతినిధి సభలో భారత ప్రతినిధి శ్రీ సమర్ సేన్ చెప్పారు.

చైనాతో మామూలు సంబంధాలు నెలకొల్పుకొనాలన్న భారత్ విధానానికి అనుగుణంగా శ్రీ సేన్ ప్రసంగం సాగింది.

సమితిలో చైనా ప్రవేశించాలని ఇరవై యేళ్లకు పైగా భారత్ వాదిస్తున్నదని, ప్రపంచంలో వున్న చైనా ఒకటేనని, అది చైనా ప్రజా రిపబ్లిక్ మాత్రమేనని ఆయన అన్నారు.

ఐక్యరాజ్యసమితిలో చైనాకు ఒకే స్థానం వున్నది. ఈ స్థానంలో కూర్చునే హక్కు చైనా ప్రజా రిపబ్లిక్‌కు మాత్రమే వున్నది. ఈ సత్యాన్ని భారత్ 1949 లోనే గుర్తించింది. ఆనాటి నుంచి సమితిలో చైనాకు మాత్రమే సభ్యత్వం ఇవ్వాలని భారత్ కోరుతున్నది.

సమితిలోని అన్ని సంఘాలలోను తైవాన్ స్థానే చైనాకు సభ్యత్వం ఇవ్వాలన్న అల్బేనియా తీర్మానానికి అనుకూలంగా భారత్ ఓటు చేస్తుందని శ్రీ సేన్ ప్రకటించారు.

పాన్‌బ్రోకర్ల చట్టం సవరణకు విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 23—ఆంధ్రప్రదేశ్‌లో వడ్డీ వ్యాపారం నిబంధనల సవరణ సమస్యల పరిశీలనకు ప్రభుత్వం నియమించబడిన కమిటీ అధ్యక్షులు శ్రీ జె.వి. నరసింగరావు (మాజీ ఉపముఖ్యమంత్రి) నిన్న విజయవాడ వచ్చారు.

స్థానిక ఫైనాన్స్ అండ్ పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ సజ్జా కోటి సూర్యప్రకాశరావు చౌదరి శ్రీ నరసింగరావును కలుసుకుని పాన్‌బ్రోకర్ల సమస్యలను వివరించారు.

వడ్డీ వ్యాపారస్తులనగానే పేద ప్రజలను పీడించే వారన్న అభిప్రాయం ఒకటి ప్రబలి ఉన్నదని, అలాటి వర్గాలు కొన్ని యీ వ్యాపారంలో ఉన్న మాట నిజమే అయినా న్యాయ సమ్మతంగా వడ్డీ వ్యాపారం చేసే వారు అధిక సంఖ్యలో ఉన్నారనీ, అందువల్ల యీ వ్యాపారంలోని సంఘ వ్యతిరేక శక్తులు చర్యలు అరికట్టడానికి, న్యాయ సమ్మతంగా వ్యవహరించే వ్యాపారస్తుల ప్రయోజనాలను కాపాడడానికి తగిన చర్యలు అవసరమని శ్రీ కోటి సూర్యప్రకాశరావు చౌదరి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం మన రాష్ట్రంలో యీ వ్యాపారానికి సంబంధించినంత వరకు ఆంధ్ర ప్రాంతానికి ఒక చట్టం, తెలంగాణా ప్రాంతానికి మరొక చట్టం ఉంది. అలా కాక మొత్తం రాష్ట్రానికి సమగ్రమైన చట్టం అవసరమని ఆయన తెలిపారు.

శ్రీ నరసింగరావు యీ సమస్యలను శ్రద్ధగా విని తాము తప్పక వీటిని పరిశీలించి గలమని వాగ్దానం చేశారు.

— — — o:o — — —

మంత్రుల కార్యదర్శులు

హైదరాబాదు, అక్టోబరు 23—శ్రీ బి. ఎల్. నరసింహులు, డిప్యూటీ కలక్టరు, పదవీ స్వీకరణ నాటి నుంచి ముఖ్యమంత్రికి ప్రయివేటు కార్యదర్శిగా నియమితులయ్యారు.

శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి, డిప్యూటీ కలక్టరు, ధర్మదాయ శాఖామంత్రికి ప్రయివేటు సెక్రటరీగా నియమించబడ్డారు.

శ్రీ గోపాలం, తాసిల్దారు, పురపాలక శాఖామంత్రికి ప్రయివేటు సెక్రటరీగా నియమించబడ్డారు.

శ్రీ మహ్మద్ అబ్బాస్ ఆలీఖాన్, తాసిల్దార్‌ను, సెప్టెంబరు 30 నుంచి గృహనిర్మాణ శాఖామంత్రికి ప్రయివేటు కార్యదర్శిగా నియమించారు.

శ్రీ కె. రామమూర్తి, సెలక్షన్ గ్రేడ్ అసిస్టెంటు సెక్రటరీని ఈ నెల 6 నుంచి పంచాయితీరాజ్య శాఖామంత్రికి ప్రయివేటు కార్యదర్శిగా నియమించారు.

శ్రీ కె. బలరామరాజు, పంచాయితీరాజ్య శాఖలో అకౌంట్సు అధికారును మార్కెటింగ్ శాఖామంత్రికి ప్రయివేటు సెక్రటరీగా నియమించారు.

శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం, సెలక్షన్ గ్రేడ్ సెక్షన్ ఆఫీసరు, (సాధారణ పరిపాలనశాఖ) ఈ నెల 1 నుంచి ముఖ్యమంత్రికి ప్రయివేటు కార్యదర్శిగా నియమితులయ్యారు.

— — — o:o — — —

సోవియట్ భూమి పాటకుల సమావేశం

విజయవాడ, అక్టోబరు 23—భారత—సోవియట్ సాంస్కృతిక సంఘం విజయవాడ శాఖవారి ఆధ్వర్యాన ఈ నెల 24ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ వెదిరండ్ల హనుమంతరాయ గ్రంథాలయం హాలులో సోవియట్ భూమి పాటకుల సమావేశం జరుగుతుంది. శ్రీ ఎ. ఎ. ఫిలిపెంకో (సోవియట్ కాన్సులేట్ జనరల్ సమావార శాఖాధిపతి) శ్రీ వి. వి. కృష్ణారావు, శ్రీ కంభంపాటి సత్యనారాయణ ప్రభృతులు పాల్గొంటారు.

మద్రాసు, అక్టోబరు 23—శ్రీ ఎన్. ఎ. భాజా మొహిద్దీన్, రాజ్యసభ సభ్యులు ఈ నెల 31న న్యూయార్క్ వెడతారు. తిరుగు ప్రయాణంలో ఐరోపా, అల్బేనియా దేశాలలో పర్యటించి వస్తారు.

ఉర్దూ ప్రజలకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాలు

కేంద్ర ఉప మంత్రి ఆశాభావం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 23· తెలుగు మాట్లాడే వారితోబాటు, ఉర్దూ తెలిసిన అభ్యర్థులకు కూడా ప్రభుత్వోద్యోగాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాముఖ్యమివ్వాలని దేశీయాంగ ఉపమంత్రి శ్రీ వృక్షుద్దీన్ పాషమొహిసిన్ పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ఉర్దూ మాట్లాడే ప్రజల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయాన్ని తప్పక పరిశీలించగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల సంఘం ప్రతినిధులు నిన్న రాజభవన్‌లో ఆయనను కలుసుకుని వినతి పత్రం సమర్పించినప్పుడు వారితో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

తెలుగు తెలిసిన వ్యక్తులే ప్రభుత్వోద్యోగాలకు అర్హులని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిటీవల ఒక ఉత్తర్వు జారీ చేసిందని, ఆ వినతి పత్రంలో పేర్కొనబడింది.

రాజకీయాలతో ప్రమేయం పెట్టుకోకుండా కాలాన్ని చదువుకు వినియోగించవలసిందిగా, శ్రీ మొహిసిన్ వారికి సలహా యిచ్చారు.

రాజకీయ జోక్యం వల్ల విద్యార్థుల మనసుల పెడుగుదలకు నష్టం వాటిల్లుతుందని అందువల్ల విద్యారంగంలో రాజకీయ జోక్యం వుండరాదని ఆయన అన్నారు.

మతాతీతమైన భారత దేశంలో ముస్లింలీగ్, మజ్లిస్, ఇత్తెహాదులే ముస్లిమానందంటే మతపరమైన సంస్థలు పని చేస్తుండడం పట్ల హెచ్చరికగా వుండాలని ఆయన విద్యార్థులకు చెప్పారు. పౌరుల మధ్య ద్వేషభావం సృష్టి కావడానికి మతపరమైన సంస్థలే కారణమని ఆయన విమర్శించారు. ఈ సంస్థలు ఆలోచితంగా ఆర్. ఎస్. ఎస్., జనసంఘం వంటి మతపరమైన సంస్థను బలిష్టం చేస్తున్నాయని ఆయన అన్నారు. తమకు తెలిసినంతవరకు, ముస్లింలీగ్‌కు చెందిన ఒక్క సభ్యుడు కూడా ముస్లింలకు ప్రత్యేక విద్యా సౌకర్యాన్ని సూచించలేదని ఆయన చెప్పారు.

విద్యార్థుల ప్రతినిధి వర్గానికి, విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ మీర్జారఫీక్‌అహ్మద్ బేగ్ నాయకత్వం వహించారు. శ్రీయుతులు మీర్జాయూసుఫ్‌బేగ్, మిహారాణాప్రతాప్, మీర్జాఅఫ్జల్లాబేగ్, హమీదుల్జాఫర్ ప్రతినిధి వర్గంలో వున్నారు.

హైదరాబాదు, అక్టోబరు 23—ఆంధ్రప్రదేశ్ విడుదలైన కైదీల సహాయక సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ నైనాగాడె లింగన్న గౌడ్‌ను (మాజీ—ఎం. పి) అధ్యక్షులుగా తిరిగి ఎన్నుకున్నది.

రైలు ప్రయాణ ఛార్జీలపై పన్ను

ఆర్డినెన్సులో వివరాలు వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 23 : రాష్ట్రపతి నిన్న రాత్రి జారీ చేసిన ఆర్డినెన్సు ప్రకారం రైలు ప్రయాణ ఛార్జీలపై పన్ను విధించడం కొత్తగా కొన్ని చర్యలు గైకొనబడినవి.

వార్తా పత్రికలపైనా, లదితర అన్ని రకాల పత్రికలపైనా ప్రతికి రెండు పైసలు చొప్పున ఎక్సైజు సుంకం విధించబడుతుంది.

భారతీయ స్టాంపులు, కేంద్ర ఎక్సైజు సుంకాల చట్టాన్ని సవరిస్తూ ఇచ్చిన నిర్వచనాన్ని బట్టి వార్తలు, లేఖ వార్తలపై వ్యాఖ్యలు కలిగిన ముద్రిత ప్రతి ఏదైనా, వారు పత్రిక యేనని అర్థం చెప్పబడింది.

స్టాంపుల చట్టాన్ని సవరించడం ద్వారా ఎక్స్‌చేంజి బిల్లులపైనా, సుంకాన్ని సమాలు చేయడానికి వీలైన ఇతర సాధనాలపైనా పదిపైసలు అదనపు సుంకం విధించారు.

ఈ అదనపు సుంకం విధించబడిన స్టాంపుపై శరణార్థుల సహాయార్థం అని వ్రాయబడి వుంటుంది. వీటిపై కొత్త సమూహాలాగాని, కొత్త బొమ్మగాని వుండవచ్చు. లేకపోనూ వచ్చు.

రైలు ప్రయాణాల ఛార్జీలు ఒక రూపాయి లేదా అంతకు మించి వుంటే వాటిపై అయిదు శాతం పన్ను వసూలు చేస్తారు. ఇది సీజను టిక్కెట్లకు కూడా వర్తిస్తుంది. రెండు స్టేషన్ల మధ్య ప్రయాణానికీ సంబంధించిన సీజను టిక్కెట్టు విషయంలో ఒక పైపు ప్రయాణ ఛార్జీ రూపాయికి లోపుగా వుంటే అయిదు శాతం పన్ను చెల్లించవలసిన్నర లేదు.

వైజేజీ కూపన్లపై ప్రయాణం చేసే వారు ఆ కూపన్ల ఛార్జీలో అయిదు శాతం గాని లేదా అయిదు పైసలుగాని లేదా ఏది ఎక్కువైతే అది పన్నుగా చెల్లించాలి. ఈ పన్నులను రైల్వే యంత్రాంగం వసూలు చేస్తుంది. అవసరమైన సందర్భాలలో ఛార్జి, పన్ను కలిపినప్పుడు రెండు, రెండున్నర పైసలు తగ్గితే దాన్ని అయిదు పైసలకు పూర్తి చేసి వసూలు చేస్తారు.

పోస్టుకార్డులు, రిజిస్టరు పొందిన వార్తా పత్రికలు మినహా మిగతా పోస్టల్ వస్తువులపై (పోస్టు ద్వారా లేక టెలిగ్రామ్, కార్యాలయం ద్వారా బట్వాడా అయ్యే) అయిదుపైసల పన్ను విధించబడింది. వీటిలో టెలిగ్రాములు, పోస్టుగ్రాములు, మని ఆర్డర్లు చేరివున్నవి. దీనికి సంబంధించిన ఆర్డినెన్సు జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రానికి వర్తించదు.

వన్యప్రాణి సప్తాహం

హైదరాబాదు, అక్టోబరు 23—వన్యప్రాణి సప్తాహోత్సవ సందర్భంగా అక్టోబరు 24వ నెహ్రూ జూలాజికల్ పార్కులోకి 12 సంవత్సరాలలోపు గల విద్యార్థిని విద్యార్థులను ఉచితంగా ప్రవేశింపచేస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సప్తాహోత్సవాలకు ప్రారంభంగావిస్తారు.

ఏనుగులైన, ఒంటెలైన సగంచార్జిలతో తిప్పుతారు. పగటిపూట సాలుగు గంటల నుండి 5—30 గంటల వరకు పెద్దలకు కూడా ఉచిత ప్రవేశాలు.

మంత్రి శ్రీ సిద్దారెడ్డి

హైదరాబాదు, అక్టోబరు 23· ఇరిగేషన్ మంత్రి శ్రీ కింసిద్దారెడ్డి ఈ నెల 26 న సూర్యాపేట వెడతారు. అక్కడనుంచి ఖమ్మం వెళ్ళి దుర్భిక్ష నివారణ కార్యక్రమాలను పర్యాలోకన చేసి, 27 వ తేదీకి రాజధాని చేరతారు.

ప్రస్తుత పరిస్థితిలో ఎస్. సి. సి. బృహత్తర పాత్ర: రాష్ట్రాలకు కేంద్రం లేఖ

న్యూఢిల్లీ, అక్టోబరు 23: ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ఎస్. సి. సి. నిర్వహించగల పాత్రను గురించి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు భారత ప్రభుత్వం లేఖలు వ్రాసిందని రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ చెప్పారు.

ఎన్. సి. సి. రాష్ట్ర ప్రతినిధుల సమావేశాన్ని రక్షణ మంత్రి ప్రారంభిస్తూ ఎన్. సి. సి. లో చేరితే సైనిక దళాలలో తప్పక చేరాలన్న నియమంలేదని, అయితే యీ కాడెట్స్‌కు కేటాయించగలిగే కొన్ని సమాలున్నాయనీ అన్నారు. పౌర రక్షణ, అత్యవసర సర్వీసుల నిర్వహణ, ట్రాఫిక్ అదుపు, ఆసుపత్రులలో డ్యూటీలను వీరు నిర్వహించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాలను జాగ్రత్తగా పరిశీలించ గలదనే తాము ఆశిస్తున్నామన్నారు.

ఎన్. సి. సి. రాష్ట్ర ప్రతినిధుల గత సమావేశం తర్వాత, దేశ తూర్పు సరిహద్దులో విషాద పరిణామాలు సంభవించాయంటూ బంగ్లాదేశ్ నుంచి లక్షలాది శరణార్థులు రావడం వల్ల భారతదేశ ఆర్థిక పరిస్థితిపై తీవ్రమైన పరిణామాలు కలిగాయన్నారు.

— — o:o — —

మద్రాసులో భారీవర్షం

మద్రాసు, అక్టోబరు 23· తమిళనాడులో ఈశాన్య ఋతుపవనాల ప్రభావం వల్ల మొన్నటి నుంచి భారీగా వర్షాలు కురుస్తున్నవి. మద్రాసు నగరం, దాని పరిసరాలలో కుంభవృష్టి ఫలితంగా నగరంలో పల్లపు ప్రాంతాలు, ముంగిళ్లవాడలు జలమయమైనాయి.

రాష్ట్రప్రభుత్వంపై మరొక రిట్ దాఖలు

ముల్కీ నిబంధనల అమలుపై

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 23: ముల్కీ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం అమలు పర్చకుండా, నాన్‌ముల్కీలను తెలంగాణా ప్రాంతంనుంచి బదిలీ చేయకుండా నిరోధించవలసిందని కోరుతూ శ్రీ పి. వెంకటరావు మరొకాయన లాయలు చేసిన రిట్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిన్న స్వీకరించింది.

రాష్ట్ర హైకోర్టు పూర్తి ధర్మాసనంచే ముల్కీనిబంధనలపై విచారణ జరిపి వడినందున, పూర్తి ధర్మాసనం భవిష్యత్తులో యివ్వగల తీర్పు అమలును నిష్ఫలం చెయ్యాలన్న దురుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రాంతానికి చెందిన వారైన అధికారులు దిగువ తరగతి ఉద్యోగులను తెలంగాణా ప్రాంతంనుంచి త్వరితంగా బదిలీ చేయడానికి చర్యలు గైకొంటున్నదని దరఖాస్తుదారులు పేర్కొన్నారు.

ప్రభుత్వం పై ఇంజక్షన్ ఉత్తర్వు జారీ చేయాలని దరఖాస్తు దారులు కోరారు.

ప్రభుత్వం యింతవరకు ఎలాంటి నిర్ణయం చేయలేదని, ప్రభుత్వ న్యాయవాది శ్రీ పి. శివశంకర్ కోర్టుకు తెలియ జేశారు.

రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదాన్ని సమోదుచేసుకున్నాక, ఈ దశలో తాత్కాలిక ఆదేశం యివ్వడానికి వీలున్నదని తాము భావించడం లేదని న్యాయమూర్తి శ్రీ రామచంద్రరావు పేర్కొన్నారు.

రిట్‌పై వివరణ అక్టోబరు 25కి వాయిదా పడింది.

ఆకాశవాణి

సోమవారం అక్టోబరు 25

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

విశాఖపట్నం: 322.6 మీ
కడప: 333.3 మీ

సా:—5.30 నుండి రా:— 10.30 వరకు

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 భక్తిముక్తావళి 6.45 గానసుధ 7.04 కార్యక్రమ వివరణ 7.15 పి. వరలక్ష్మి : గాత్రం 7.30 సంస్కృత పాటం 7.45 చిత్రసీమ 8.20 అమ్మల సత్యవతి : వయోలిన్

మ:— 11.45 ఉన్నత పాటశాలలకు 12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వాద్యగోష్ఠి 1.30 పి. వరలక్ష్మి : గాత్రం

సా:—5 30 విజయవాడ వారి 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.00 అనగనగ 7.15 ఇల్లాలికి 7.30 మీరు కోరిన పాటలు 8.00 విశాఖ తరంగిణి 8.15 అమ్మల సత్యవతి : వయోలిన్ 9.15 సమైక్య భారతి 9.30 జానపదగేయాలు 9.45 స్వరతరంగిణి 10.30 జనగణమన.

దరాబాద్-బి

(217.4 మీ)

ఉ:—6 30 వందేమాతరం 7.30 నేటి కార్యక్రమాలు 7.35 హిందూస్థానీ సంగీతం 7.50 ప్రసంగం 8.00 కర్ణాటక సంగీతం 8.20 చిత్రసీమ 9.00 మెహబూబ్‌ఖాన్—సారంగి.

మ:— 2.00 శాస్త్రీయ సంగీత్ 2.20 ఫిల్మ్‌గానే

సా:5.30 హిందూస్థానీ సంగీతం 6.40 చిత్రతరంగిణి 7.05 జానపదగేయాలు 7.20 మణిమంజరి 8.05 లక్ష్మీశంకర్, నిర్మలాదేవి తుమ్రీ 8.25 వేణువు 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

విశాఖపట్నం:—322.6 మీ
ఉ:—6.00 నుండి 9.00 వరకు
మ:—11.45 నుండి 2.30 వరకు

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 పాలబడులు 6.55 గీతవాద్యం 7.15 ప్రాంతీయ సంగీతం 7.30 సంస్కృత పాటము 7.45 సంగీత శిక్షణ 8.20 హైదరాబాద్ వారి

మ:—11.45 ఉన్నత పాటశాలలకు 12.05 వాద్యబృందం 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడి పంటలు 1.20 చిత్రతరంగిణి

సా:—5.30 మెమ్మంగుడి ఆర్. శ్రీనివాస అయ్యర్ : గాత్రం 5.55 స్థానిక ప్రకటనలు 6.15 బాలవిహార్ 6.30 చిత్ర తరంగిణి 7.15 పంటసీమలు 7.45 యువ భారతి 9.15 విజ్ఞానశాస్త్ర సమీక్ష 9.30 జానపద గేయాలు 9.45 స్వర తరంగిణి 10.30 జనగణమన.

మద్రాసు

416.7 మీటర్లు

ఉ:—5.55 వందేమాతరం 6.35 సంగీతామృతం 7.30 సంగీతమంజరి 7.45 భూమంగళం జయలక్ష్మి 9.04 చిత్రగానం.

మ:—11.40 ఉన్నతపాటశాలలకు 12.04 చిత్రగానం 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 2.30 గాత్రం 3.24 మెల్లిసై

సా:—5.00 వాద్యసంగీతం 5.04 కె.పి. కృష్ణమూర్తి : నాదస్వరం 6.45 చిత్రగానం 9.15 ఇసై చెల్వా 9.45 రాగం, తానం, పల్లవి 10 30 చిత్రగానం 11.04 జనగణమన.

వారిశ్రామిక సంబంధాలపై రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తి బాధ్యత

కేంద్ర ప్రభుత్వం జోక్యం పట్ల వివిధ రాష్ట్రాల కార్మిక శాఖా మంత్రుల ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, అక్టోబరు 23· ఇక్కడజరుగుతున్న భారత కార్మిక వ్యవహారాల మహాసభకు హాజరవుతున్న వివిధ రాష్ట్రాల కార్మిక శాఖా మంత్రులు, పారిశ్రామిక వివాదాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలకు గల అధికారాల్లో జోక్యం చేసుకొనడానికి కేంద్రం చేయుగల ప్రయత్నాన్ని ప్రతిఘటించడానికి సమైక్యమై నిలిచినట్లు చెప్పారు.

పారిశ్రామిక సంబంధాల విషయంలో తగు చర్యలు గైకొనే పక్కు రాష్ట్ర ప్రభుత్వాలకే వుండాలని రాజ్యాంగం ఆమోదించినంతకాలం తామే రాష్ట్ర మంత్రులుగా వుంటామని ఉత్తరప్రదేశ్ కార్మిక శాఖా మంత్రి శ్రీ గణేష్‌దత్ బాజపాయ్ నేడు మహాసభలో పేర్కొన్నారు.

అంతర్ రాష్ట్ర సంబంధాలుగల పరిశ్రమల పారిశ్రామిక సంబంధాలను కేంద్రం తన అధికారం క్రిందికి తీసుకుంటే, రాష్ట్రాలకు విద్యుత్ సరఫరాలు, నీటి సరఫరాలు, మాత్రమే మిగులుతాయని ఆయన అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, రాష్ట్రాలలోని పరిశ్రమల్లో వివాదాల పరిష్కారం విషయంలో కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాల పై ఆధారపడివున్నందున పారిశ్రామిక వివాదాల శాసనం క్రింద చర్యలు గైకొనే అధికారం యికముందు కూడా రాష్ట్రప్రభుత్వాలకే వుండాలని ఆయన చెప్పారు.

మహారాష్ట్ర కార్మిక శాఖా మంత్రి శ్రీ తిడ్కే ఆయనమ సమర్థిస్తూ రాష్ట్రాలలో వున్న కేంద్ర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన పారిశ్రామిక వివాదాల పరిశీలన బాధ్యత పూర్తిగా రాష్ట్రప్రభుత్వాలకే వుండాలనికోరారు.

తమిళనాడు కార్మిక శాఖామంత్రి శ్రీనివాసన్ నిన్నటి సమావేశంలో మాట్లాడుతూ ఒకటికన్నా ఎక్కువరాష్ట్రాలలో వున్న పరిశ్రమల ముఖ్య ఏకాత్మకత ఉండాలన్న కారణం చెప్పి పారిశ్రామిక సంబంధాల బాధ్యతనురాష్ట్రాలనుంచి స్వాధీనం చేసుకొనడానికి చేయబడే ప్రతిపాదనను తమిళనాడు ప్రభుత్వంఅంగీకరించబోదని తెలియజేశారు.

— — o:o — —

హైదరాబాద్‌లో పాల సరఫరా

ప్లాంటు మేనేజరు వివరణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, అక్టోబరు 23: హైదరాబాద్ సమగ్ర పాలసరఫరా పథకం వారు ప్రతిరోజు జంటనగరాలలో 112500 ల పాలు విక్రయిస్తున్నారు.

ప్రత్యేక పాష్టికాహార కార్యక్రమం క్రింద మునిసిపల్ కార్పొరేషన్ వారు నిర్వహించే శిశుసంక్షేమ కేంద్రాలకు రోజుకు 6800 ల పాలు సప్లయిచేస్తున్నారు.

శిశుసంక్షేమ సంస్థ కేర్ కార్యక్రమం క్రింద పాటశాల విద్యార్థులకు 29 వేల పాలు సప్లయి చేస్తున్నారు. తక్కువ ఆదాయం గల వర్గాల వారికి 2250 పాలు సప్లయి చేస్తున్నారు.

నగర పరిసరాలలో గల వివిధ పాల శీతలీకరణ కేంద్రాలనుండి 73 వేల లీటర్ల పాలను సేకరించడం జరుగుతున్నదని ప్లాంటు మేనేజరు డాక్టరు పూర్ణచంద్రరావు చెప్పారు.

ఆరు శాతం కొవ్వు గల అంబలీటరు పాలు నగరంలో 70 పైసలకు విక్రయిస్తున్నారు.

హైదరాబాద్‌లో పాల సరఫరా

ప్లాంటు మేనేజరు వివరణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, అక్టోబరు 23: హైదరాబాద్ సమగ్ర పాలసరఫరా పథకం వారు ప్రతిరోజు జంటనగరాలలో 112500 ల పాలు విక్రయిస్తున్నారు.

ప్రత్యేక పాష్టికాహార కార్యక్రమం క్రింద మునిసిపల్ కార్పొరేషన్ వారు నిర్వహించే శిశుసంక్షేమ కేంద్రాలకు రోజుకు 6800 ల పాలు సప్లయిచేస్తున్నారు.

శిశుసంక్షేమ సంస్థ కేర్ కార్యక్రమం క్రింద పాటశాల విద్యార్థులకు 29 వేల పాలు సప్లయి చేస్తున్నారు. తక్కువ ఆదాయం గల వర్గాల వారికి 2250 పాలు సప్లయి చేస్తున్నారు.

నగర పరిసరాలలో గల వివిధ పాల శీతలీకరణ కేంద్రాలనుండి 73 వేల లీటర్ల పాలను సేకరించడం జరుగుతున్నదని ప్లాంటు మేనేజరు డాక్టరు పూర్ణచంద్రరావు చెప్పారు.

ఆరు శాతం కొవ్వు గల అంబలీటరు పాలు నగరంలో 70 పైసలకు విక్రయిస్తున్నారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada—3
Editor : S. Sambhu Prasad.
Phone: Vijayawada 5667&5226

బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శనం

విజయవాడ, అక్టోబరు 23—నేషనల్ యూనియన్ ఆఫ్ బ్యాంకు ఎంప్లాయీస్ ఆధ్వర్యాన 21, 22 తేదీలలో యిక్కడ బ్యాంకు ఉద్యోగులు స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచి ఎదుట ప్రదర్శనలు చేశారు. ట్రేడ్ యూనియన్లలో రాజకీయ పార్టీల జోక్యాన్ని గర్హిస్తూ యీ ప్రదర్శనం నిర్వహించారు.

హైదరాబాదు, అక్టోబరు 23—వ్యాపార శాఖామంత్రి శ్రీ ఎ. భగవంతరావు అక్టోబరు 22న విజయవాడ వెళ్లి 24వ తేదీన తిరుపతి చేరుతారు.

శ్రీ మోహన్ లకీ స్టార్ కీలు
ఇంటర్మీ డియట్ కు
6 నుండి 10వ తరగతి వరకు, మెట్రిక్ అన్ని సబ్జక్టులకు
3వ తరగతి రు. 1—50; 4వ తరగతి రు.1—50; 5వ తరగతి రు.2—00
శ్రీ మోహన్ టెన్త్ పేపర్సు
ఇంటర్మీడియట్‌కు 7, 10 తరగతులకు కలవు.
శ్రీ మోహన్ పాకెట్ డిక్షనరీ రు 2-25 (ఇం. తె.)
శ్రీ మోహన్ బుక్ డిపో, విజయవాడ—1.

విటమిన్లు మరియు ఖనిజముల లోపముతో మీ కుటుంబము యొక్క ఆరోగ్యమునకు ఎంతో అవసరము
వారికి తగినన్ని లభిస్తున్నాయా?

విటమిన్లు మరియు ఖనిజముల లోపముతో మీ కుటుంబపు ఆరోగ్యము పాడవవచ్చును. ఆలసట, జబ్బు, ఆకలిలేకపోవడము, విరుద్ధాహము, తర్కుడు మరియు పళ్ళ తారడ మొదలైనవన్నీ అవసరమైన విటమిన్లు మరియు ఖనిజముల లోపమువల్ల మామూలుగా కలుగుతాయి అయినా విటమిను మరియు ఖనిజములను గురించి అశ్రద్ధ చేయబడుతుంది ఎంతో జాగ్రత్తగా ఆలోచించి తయారుచేసిన ఆహారములో కూడ, సమృద్ధియైన ఆహారమున సరియైన ఆహారము అనుటకు వీలులేదు. ఎన్నో రకముల ఆహారములో కూడ విటమిన్లు మరియు ఖనిజముల లోపించవచ్చును. కనుక, మీ కుటుంబమునకు ఎంతో అవసరమైన విటమిన్లు మరియు ఖనిజములు తగు పరిమాణములలో లభిస్తున్నాయని ఎలా నిశ్చయము చేసుకోగలరు?
మీ కుటుంబములో ప్రతి ఒక్కరికి నిశ్చయముగా అవసరమైన పోషక పదార్థములు వారికి కావలసిన పరిమాణములలో లభించుటకు, వారికి విమ్‌గ్రాన్—స్పెషల్ వారివిధవ విటమిన్లు మరియు ఖనిజములగల మిశ్రమము యివ్వండి. రోజూ ఒక బిళ్ళ చాలును. ఈ ఆరోగ్య సూత్రమును నేడే ఎందుకు అలవాటుచేసుకోకూడదు? విమ్‌గ్రాన్‌లో పదకొండు ముఖ్యమైన విటమిన్లు మరియు ఎనిమిది ఖనిజములు ఉన్నాయి. తుష్టిగా పెంపొందిస్తుంది మరియు శక్తి తిరిగి కలిగించుటలో సహకరించును. శేష్ఠమగు ఎముకలను మరియు పళ్లను బలిష్టముగా ఉంచుతుంది. విటమిను సి అందు తాపంతా అర్థరుంది. విటమిను ఎ దృష్టిని జాగ్రత్తగా మరియు చర్మమును ఆరోగ్యవంతముగా ఉంచుతుంది. విటమిను బి-12 ఆకలిని అధికము చేస్తుంది మరియు శక్తిని కలిగిస్తుంది — ఇంకా, మీ కుటుంబముయొక్క ఆరోగ్యమునకు ఎంతో అవసరమైన యితర ముఖ్యమైన పోషక పదార్థములు ఉన్నాయి.

విమ్‌గ్రాన్
ఏనిర విటమిన్లు మరియు ఖనిజములగల మిశ్రమము
11 విటమిన్లు మరియు 8 ఖనిజములు కలవి
ఒకే ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది.
SARABHAI CHEMICALS

సుఖ సంతోషములకు
రహదారి సాధనము
తమిళనాడు రాఫిల్ టిక్కెట్లు కొనండి
రు. 1,00,000 మొదటి బహుమతి ఒక్కొక్క సీరీస్‌నకు
బహుమతుల మొత్తం విలువ:
రు. 7,00,000*
మొత్తం బైగులు: 2132

గంటల పంచాంగం

శ్రీ విరోధికృత్ సం. కార్తీక శు. పంచమి

1971వ సం. అక్టోబరు 24 ఆదివారం

అది: శు. పంచమి: రా. 10.49, తదుపరి: ఉ. 9.00, వర్జ్యం: సా. 5.31 నుండి 7.13 వరకు.

1971వ సం. అక్టోబరు 25 సోమవారం

పోయి: శు. షష్ఠి: రా. 11.31, తదుపరి: ఉ. 10.33, వర్జ్యం: ఉ. 8.51 నుండి 10.33 వరకు, రా. 8.33 నుండి 10.13 వరకు.

ఆంధ్రపత్రిక

ఉలిలేయని యొనరించిన
పలుకుల యుత్రియము తన మనంబునకును ద
నొకులకు నతి సేయకునికి
వరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ సం. కార్తీక శు. పంచమి
ఆదివారం

కొత్త విధింపులు

—:o:—

బంగ్లా శరణార్థుల సమస్య మహాలంగా ఏర్పడిన పరిస్థితిని తట్టుకోడానికి నీలుగా అదనపు ద్రవ్యాన్ని సాధించడానికి ఆర్డినెన్స్‌లద్వారా కొత్త విధింపులు ప్రకటించబడినాయి. రాష్ట్రాలు గూడా ఇందు నిమిత్తం అదనపు ద్రవ్యాన్ని సమకూర్చాలని, ఆ మొత్తము ఈ మొత్తాలు కలిసి పాలుకు వికరం 70 కోట్ల రూపాయల ఆదాయాన్ని తెచ్చేవిగా ఉంటాయని చెప్పబడుతున్నది. శరణార్థులకోసం అవుతున్నఖర్చుకోసం బడ్జెట్‌లో కొంతమొత్తం కేటాయించబడింది. తర్వాత సప్లిమెంటరీ బడ్జెట్ గూడా ఇందు నిమిత్తం తెచ్చారు. అట్లా ఆ ఖర్చుకు దాదాపు 260 కోట్ల రూపాయలదాకా కేటాయింపబడి ఉంది. ఇప్పుడు ఈ 70 కోట్ల రూపాయలమేరకు అదనపు విధింపులు వేస్తున్నారు. ఇట్లా దేశంలో ఈ శరణార్థుల పోషణకు డబ్బు సమకూర్చబడుతున్నది.

ఇదిగాక విదేశాలనుంచి కొంత సహాయం లభిస్తున్నది. అయితే ఈ ఇస్తున్న సహాయం ఇచ్చుటి అవసరాలకు ఎంతో తగ్గి ఉంటున్నది. దీనికి తోడు శరణార్థుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సైన్యం దమననీతి ఎక్కువైనా, అక్కడ క్షామ పరిస్థితులు ఏర్పడినా, ఆ శరణార్థుల సంఖ్య ఇంకా పెరిగిపోయే లక్షణం ఉంటుందంటున్నారు. ఇప్పటివరకు దాదాపు 90 లక్షల 95 వేలమందిదాకా శరణార్థులు భారతదేశంలో చేరినట్లు అంచనా. ఇంతమందిని పోషించడం అన్నదే పెద్ద విషయం. అయినా భారతదేశం ఆ భారాన్ని భరిస్తున్నది. ప్రపంచ రాజ్యాలు పాక్షికంగా చూపిస్తున్నాయిగాని చెయ్యి పెద్దగా వదలడంలేదు. ఇప్పుడు ఋణదాతల బృందం సమావేశమై కొంత సహాయాన్ని గురించి ఆలోచించవచ్చునని కొందరు అంటున్నారు.

ఇట్లా ఈ శరణార్థుల సమస్య భారతదేశానికి క్లిష్టమైన ఆర్థిక సమస్యలను సృష్టించింది. ఆ సమస్యలయొక్క ఫలితం అభివృద్ధి కార్యక్రమాలపై పడకుండా జాగ్రత్తపడాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అందుకు అవసరమైన చర్యలలో ఇప్పుడు ఈ కొత్త విధింపులు ఒక భాగంగా భావించవచ్చు.

అంతేగాక 1971-72 మధ్యకాలంలో 350కోట్ల రూపాయల లోటుదారి ద్రవ్యపద్ధతిని అనుసరించబడినట్లు చెప్పబడుతున్నది. ఇందు మూలంగా ధరలు పెరగడము మొదలైన కొన్ని దుష్పరిణామాలు సంభవిస్తాయి. ఇప్పుడు ఈ కొత్త విధింపులవల్ల ఈ లోటువారీ ద్రవ్యపద్ధతి కొంత వరకు తగ్గవచ్చు.

ఇప్పుడు ఈ కొత్త విధింపుల ద్వారా సమకూర్చుకోదలచుకున్న 70కోట్ల రూపాయలు కేంద్రము, రాష్ట్రాలమధ్య 50:50 నిష్పత్తిలో ఉంటాయని భావించబడుతున్నది. అనగా 35 కోట్ల దాకా కేంద్రం వేస్తే, రాష్ట్రాలు ఇంకో 35 కోట్ల రూపాయలవరకు వేయవలసి ఉంటుంది. అయితే కేంద్రానికి ఇటువంటి విధింపుల విషయంలో ఉన్నంత వినులుబాటు రాష్ట్రాలకు లేదు. ఇప్పుడు విన్పిస్తున్న సూచనల ప్రకారం నీటి రేట్లను, విద్యుత్ రేట్లను రాష్ట్రాలు పెంచవలసి ఉంటుందని అనుకోవలసి వస్తున్నది. అయితే అన్ని రాష్ట్రాలలోను, ఆర్థికమైన స్థితిగతులు ఒకేరకంగా లేవు. కొన్ని రాష్ట్రాలలో విద్యుత్ రేట్లు ఇప్పటికే- ఇతరమైన కొన్ని రాష్ట్రాలలోకన్నా అధికంగా ఉన్నట్లు విమర్శలు ఉన్నాయి.

కాబట్టి ఈ వ్యవహారంలో రాష్ట్రాల కృషి ఏ విధంగా ఉంటుందో చెప్పలేము. ఇప్పుడు కేంద్రం సంకల్పించిన విధింపులు చాలావరకు సామాన్య ప్రజానీకానికి కష్టం కలిగించేవిగా ఉన్నాయి. అయితే ఇవి తాత్కాలికమైనవని అంటున్నారు. అది ఒక్కటే కొంత ఊపిరి పీల్చుకోడానికి అనువుగా ఉన్న విషయంగా ఉంది.

కోర్టులో నక్సలైట్ ముద్దాయిల కోట్లాట

(1వ పేజీ తరువాయి)

పక్షం నిందితులు ప్రవేశిస్తూ, విశాఖపట్నం జైలులో నిర్బంధింపబడి ఉన్న శ్రీ కొదాడి తేజేశ్వరరావు వర్గం ముద్దాయిలకు అనుకూలంగా నినాదాలుచేశారని అప్పటికే లోపలకూర్చున్న ఎదుట ఉన్న పక్షం నిందితులు (శ్రీ పాండురంగారావు ప్రభృతులు) ఆ నినాదాలు ఖండిస్తూ అవమానం చేశారని ఈ చర్య రెండు వర్గాల మధ్య ఘర్షణకు కారణమైందని ఆయన వివరించారు.

శ్రీ నాగిరెడ్డివర్గం ముద్దాయిలు న్యాయస్థానంలో ప్రవేశిస్తున్నప్పుడు విశాఖపట్నం జైలులో ఉన్నకైదీల పట్ల జైలు అధికారులు నిరంకుశంగా ప్రవర్తిస్తున్నారని జైలులో ఆనారోగ్యంగా ఉన్న శ్రీ గోవిందరావు అనే కైదీ ప్రాణాలు కాపాడాలని నినాదాలుచేశారు.

ఈ కొట్లాటలో కొంతమంది ముద్దాయిలు చొక్కాలు చిరిగాయి. శ్రీ పాండురంగారావు ఆయన సహచరులు (శ్రీయుతులు నాగిశెట్టి, జేపురుపల్లి వెంకటేశ్వరరావులపై కూడా దాడిచేశారోదాడి ప్రయత్నించినట్లు మాజీ శాసనసభ్యులు అధికారి శ్రీ ఎన్. ఏడుకొండలురావు తెలియజేశారు.

ఇవాళ కోర్టు ప్రారంభం కాగానే వరంగల్ జిల్లాకు చెందిన నరసింహారెడ్డి పోలీసు సర్కిల్

(మిగతా 7వ కాలంలో)

ఇండోనేషియాకు ఆర్థికమంత్రి సుల్తాన్ హామెంకు బుధవారంనాడు ప్రధానమంత్రి శ్రీమతి గాంధీకి కలుసుకొని మాట్లాడారు.

రాష్ట్రంలో నాయకత్వం మార్పు జరిగిన తీరు

జగ్‌జీవన్‌రామ్ వివరణ

హైదరాబాద్, అక్టోబరు 23 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఇటీవల నాయకత్వం మార్పు జరిగిన తీరులో ప్రజాస్వామ్య విరుద్ధ లక్షణం ఏమీలేదని కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, నీడిక్కడం పేర్కొన్నారు.

కొత్త నాయకుని ఎన్నికకు పార్టీ ప్రతినిధులంతగా వున్నట్లు, సంబంధాలు కలిగివున్నారని, గట్టిగా నిరూపించే వుద్దేశంతోనే అటువంటి పైకిరిని అవలంబించడం జరిగిందని ఆయన చెప్పారు.

కాని, పార్టీ నాయకుడు పార్టీని లక్ష్యపెట్టకపోతే, అది ప్రజాస్వామ్య విరుద్ధం అయిన విషయం అని శ్రీ జగ్‌జీవన్‌రామ్ పేర్కొన్నారు.

మంత్రి శ్రీ అచ్యుతరెడ్డి

హైదరాబాదు, అక్టోబరు 23- రెవిన్యూ మంత్రి శ్రీ కె. అచ్యుతరెడ్డి 25వ తేదీన అడక్కుల్ వెడతారు. ఆ రోజు రాత్రి రాజధానికి వస్తారు.

పాకిస్తాన్‌తో చర్చలకు భారత్ షరతు

ముందు బంగ్లాదేశ్ ప్రజాప్రతినిధులతో పాక్ పరిష్కారం చేసుకోవాలని శ్రీమతి గాంధి వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 23: భారతదేశంతో సంప్రదింపులు జరుపడానికి ముందు తూర్పుబెంగాల్‌లోని పంక్షోభాన్ని ఆ రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులతో పంప్రదింపుల ద్వారా పాకిస్తాన్ పరిష్కారానికి రావలసి ఉన్నదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

న్యూయార్క్ టైమ్స్ పత్రికకు ఈ వారంలో ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీమతి గాంధి యీ విషయం స్పష్టం చేశారు. అమాయకులు చెందడం, నిరాశ్రయులు చెందడం పాకిస్తాన్ మనుగడలో భాగమై పోయాయని, ఇది దురదృష్టకరమని ఆమె అన్నారు. తన దేశ ప్రజలపైనే పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం యుద్ధం చేసిందని, ఇకముందు నీరు చేస్తుందో చెప్పలేమని ప్రధాని అన్నారు.

భారతదేశం చూపిన సహనాన్ని ప్రస్తావించి, ఇలాంటి కవ్వింపు పనికిపోతే ఇంత సహనం చూపిన మరో దేశం లేదన్నారు.

భారత-అమెరికా సంబంధాలను ప్రస్తావిస్తూ, అమెరికాలో భారతదేశం పై ప్రతికూల వున్నప్పటికీ, భారత్, పాకిస్తాన్‌లను అమెరికా ఎప్పుడూ సమఉజ్జీ చేయాలని చూస్తున్నదన్న భావం ఉన్నదన్నారు. బంగ్లాదేశ్‌లో సైనిక ప్రభుత్వానికి మద్దతు లభిస్తుండడం అవసరంగా పాకిస్తాన్‌ను పటిష్టం చేయడమేనంటూ, తూర్పుబెంగాల్ సంక్షోభంపై అమెరికా దూరదృష్టితో వ్యవహరించడం లేదని చెప్పారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఇంతవరకు ఇచ్చిన ఆయుధాలను భారతదేశంపై మాత్రమే వినియోగించినట్లు అమెరికా ప్రజలకు శ్రీమతి గాంధి మళ్లీ మళ్లీ గుర్తు చేశారు.

ఈ సందర్భంగా సోవియట్ యూనియన్ పైఖరి చాలా వరకు అర్థవంతంగా ఉన్నదని శ్రీమతి గాంధి చెప్పారు.

అమెరికా చేసిన సహాయానికి ఆమె కృతజ్ఞత తెలుపుతూ, భారతదేశంలోని ప్రభుత్వ రంగానికి అమెరికా సహాయం చేయలేదని పేర్కొన్నారు.

సూయజ్ కాల్వను తెరిచే సమస్య

అమెరికా మధ్యవర్తిత్వానికి ఈజిప్టు అంగీకారం

కైరో, అక్టోబరు 23 : తాత్కాలికంగా సూయజ్‌కాల్వను వారిద్దరు రాకపోకలకు తెరచేటందులకు ఇజ్రేల్ ఈజిప్టుల మధ్య ఒక తాత్కాలిక అంగీకారాన్ని కుదిర్చేటందుకు అమెరికా ఒక అత్యున్నత విదేశాంగ శాఖ అధికారిని చర్చలలో మధ్యవర్తిగా వ్యవహరించేటందుకు పంపుతామని చేసిన సూచనను సమైక్య అరబ్ రిపబ్లికన్ ప్రభుత్వం అంగీకరించింది.

ఈ రెండు దేశాల మధ్య మధ్యవర్తిత్వానికిగాను శ్రీ జోసెఫ్ స్నోక్‌ను నియమించే ప్రతిపాదన వున్నది. శ్రీ సిస్కో విదేశాంగ శాఖలో సమీప ప్రాచ్య వ్యవహారాల ఉపమంత్రిగా పనిచేస్తున్నారు. శ్రీ స్నోక్ ఈజిప్టు నాయకులతోను ఇజ్రేలు నాయకులతోను విడివిడిగా చర్చలు జరుపుతారు. ఈ ప్రాథమిక మీద సూయజ్ కాల్వను తిరిగి తాత్కాలికంగానైనా తెరిచేటందుకు అరు సూత్రాల పథకాలకు రూపొందించటం జరుగుతుంది.

ఇటీవల ఈ అంగీకారానికి ప్రాథమికంగా కొన్ని సూచనలను అమెరికా విదేశాంగమంత్రి శ్రీ విలియం పి. రోజర్స్ సమితి సర్వప్రతినిధి సభలో చేసి వున్నారు.

పశ్చిమ బెంగాల్ సరిహద్దులో పాక్ కాల్పుల కొనసాగింపు

రాష్ట్ర అధికారులచే పౌర రక్షణ చర్యలు : రాజస్థాన్ సరిహద్దులోకూడా రక్షణ ఏర్పాట్లు

కలకత్తా, అక్టోబరు 23: పశ్చిమ బెంగాల్ ఉత్తర ప్రాంతంలోని కూచ్‌బిహార్, తూర్పుదినాజ్‌పూర్ జిల్లాలపై పాక్ సైనిక దళాలు గత మూడు మాసాలుగా తరచు కాల్పులు జరుపుతున్నవి.

నిన్న రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంలో సైనికులు జిల్లాల మేజిస్ట్రేట్లు పత్రికల వారికి ఈ విషయాన్ని తెలియజేశారు.

జిల్లాల అధికారుల సమావేశం ఏర్పాటు చేయబడింది. పాక్ దళాల కాల్పుల భయాందోళనలు సరిహద్దు పొడవునా పౌరక్షణ నిర్మాణాలు గురించి తీసుకోవలసిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు.

పాక్ దళాలు కాల్పులు జరుపు తున్నప్పటికీ భారత సరిహద్దు గ్రామాల ప్రజల నైతిక స్థాయి ఉన్నతంగానే కలదని రాష్ట్ర అధికారులు పేర్కొన్నారు.

కరీంగంజ్ వద్ద పాక్ కాల్పులు

అస్సామ్‌లోని సరిహద్దు జిల్లా అయిన కచార్‌లో కరీంగంజ్ రైల్వే స్టేషన్ సమీపంలో నిన్న ఉదయం ఒక రైలు ఇంజను పైనా, ప్రయాణం చేస్తున్న రెండుమోటారు వాహనాలపైనా పాకిస్తానీ దళాలు కాల్పులు జరిపాయి. అయితే యీ కాల్పులు గురి తప్పినవి.

కరీంగంజి సబ్‌డివిజన్‌లోని సరిహద్దు ప్రాంతాలపై పాక్ దళాలు గత అయిదు రోజులుగా కాల్పులు కొనసాగిస్తున్నవి. పాక్ దళాలు మొన్న రాత్రి నుంచి కాల్పులు తీవ్రతరం చేశాయి.

భారతీయ భద్రతా దళాలు పటిష్టంగా ఎదురు కాల్పులు జరుపుతున్నవి.

అస్సాం పి. సి. సి. విజ్ఞప్తి

పాక్ దురాక్రమణ ప్రమాదం వున్నందున పౌరరక్షణకు, శత్రువులకు చెందిన గూఢచారులను కనుగొనడానికి పంచమాంగాదళం చర్యలను అరికట్టడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అస్సామ్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు నిన్న ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

తూర్పు సరిహద్దులలో పాకిస్తాన్ తన సైనిక దళాలను భారీ ఎత్తున సమీకరించిన భిష్ట్యా పశ్చిమ బెంగాల్‌లో పౌర రక్షణ చర్యలను వీక్షణతరం చేశారు.

రాష్ట్ర గవర్నర్ ఈ మేరకు అధికారులకు అప్పగించబడ్డాయి. అందువలన పురపాలక సంఘం ప్రజోపయోగకరమైన కార్యక్రమాల నిర్వహించలేని దుస్థితిలో యున్నది.

పబ్లిక్ హెల్త్ ఎన్జిన్యూటివు ఇంజినీరు ఉత్తర్వు 14—10—71 ప్రకారం మంచినీటి సరఫరా పథకానికి రు. 56.64 లక్షల నీటి సరఫరా పథకానికి యు. 56.64 లక్షల నిర్మాణంగల భూమిని కలక్టరు నిర్ణయించే ఖరీదు యిచ్చే నిర్ణయంపై భూములను ఎక్కైరు చేయుటకు సబ్ కలక్టరును కోరుతూ మొన్న సమావేశంలో తీర్మానించారు.

మంచినీటి సరఫరా పథకానికి రు. 28.7 లక్షలకు అంచనా చేయబడి పరిశోధనలకు రు. 10,750 లు చెల్లించడమైనదని, ఈ పథకాన్ని నాలుగవ ప్రణాళికలో చేర్చి ఆవు సరమైన నిధులను అప్పుగాను, విరాళములు గాను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి కేటాయింపబడేందుగా కోరుతూ పురపాలక కమిషనరు శ్రీ బళ్ల పెదకాపు నిన్నటి సమావేశంలో సమర్పించిన 1970—71 సంవత్సరం పురపాలక సంఘ పరిపాలనా నివేదికలో నివేదించారు.

పురపాలక సంఘంలో సమగ్రమైన పథకం ఏమీ లేదని, సంవత్సరం ఆదాయం 38919 రూపాయలు, పురపాలకసంఘం బుణగ్రస్తమై యున్నదని, పురపాలక సంఘ స్థిరాస్తి విలువ 10,23,113 రూపాయలు కాగా 1,13,025 రూపాయలు చెల్లించవలసిన బాధ్యతలు కలిగి యున్నదని నివేదికలో నివరించారు.

పురపాలక సంఘం నిర్వహించిన 13 సంవత్సరాల కాలంలో ప్రజోపయోగకరమైన పలువందల పట్టణ పారిశుద్ధ్యం, రహదారుల, పాఠశాలల స్థాపన, విద్యుద్దీపాలంకరణ మున్నగు పనులు జరిగి అభివృద్ధి సాధించినదని, పట్టణవాసి సురక్షిత మంచినీటి సరఫరా, బహిర్గత మురికి నీటి సరఫరా పథకములు అత్యావశ్యకమైనవి అని, ప్రాథమిక పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వం నుండి రావలసిన గ్రాంటు రు. 11,810లు, కంటిబ్యాధులకు రు 4000లు, మొత్తం సంవత్సరానికి రు 39,430లు ఆదాయం రావాల్సి వచ్చినప్పటికీ యు. 56.64 లు ఆదాయం రావడంలేదు. మాజీ జిల్లా కోర్టు నుండి దత్తం చేయబడిన పాఠశాల నిర్వహణకు సంవత్సరానికి రు. 2,34,600లు వ్యయం అగుట వలన ప్రతి సంవత్సరం సాధారణ నిధుల నుండి రు. 1,95,170 లు ఖర్చు పెడ్డ కింద ఖర్చు అగుచున్నది. అందువలన పురపాలక సంఘం ప్రజోపయోగకరమైన కార్యక్రమాల నిర్వహించలేని దుస్థితిలో యున్నది.

పబ్లిక్ హెల్త్ ఎన్జిన్యూటివు ఇంజినీరు ఉత్తర్వు 14—10—71 ప్రకారం మంచినీటి సరఫరా పథకానికి యు. 56.64 లు నిర్మాణంగల భూమిని కలక్టరు నిర్ణయించే ఖరీదు యిచ్చే నిర్ణయంపై భూములను ఎక్కైరు చేయుటకు సబ్ కలక్టరును కోరుతూ మొన్న సమావేశంలో తీర్మానించారు.

మంచినీటి సరఫరా పథకానికి రు. 28.7 లక్షలకు అంచనా చేయబడి పరిశోధనలకు రు. 10,750 లు చెల్లించడమైనదని, ఈ పథకాన్ని నాలుగవ ప్రణాళికలో చేర్చి అవసరమైన నిధులను అప్పుగాను, విరాళములు గాను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి కేటాయింపబడేందుగా కోరుతూ పురపాలక కమిషనరు శ్రీ బళ్ల పెదకాపు నిన్నటి సమావేశంలో సమర్పించిన 1970—71 సంవత్సరం పురపాలక సంఘ పరిపాలనా నివేదికలో నివేదించారు.

పురపాలక సంఘంలో సమగ్రమైన పథకం ఏమీ లేదని, సంవత్సరం ఆదాయం 38919 రూపాయలు, పురపాలకసంఘం బుణగ్రస్తమై యున్నదని, పురపాలక సంఘ స్థిరాస్తి విలువ 10,23,113 రూపాయలు కాగా 1,13,025 రూపాయలు చెల్లించవలసిన బాధ్యతలు కలిగి యున్నదని నివేదికలో నివరించారు.

పురపాలక సంఘం నిర్వహించిన 13 సంవత్సరాల కాలంలో ప్రజోపయోగకరమైన పలువందల పట్టణ పారిశుద్ధ్యం, రహదారుల, పాఠశాలల స్థాపన, విద్యుద్దీపాలంకరణ మున్నగు పనులు జరిగి అభివృద్ధి సాధించినదని, పట్టణవాసి సురక్షిత మంచినీటి సరఫరా, బహిర్గత మురికి నీటి సరఫరా పథకములు అత్యావశ్యకమైనవి అని, ప్రాథమిక పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వం నుండి రావలసిన గ్రాంటు రు. 11,810లు, కంటిబ్యాధులకు రు 4000లు, మొత్తం సంవత్సరానికి రు 39,430లు ఆదాయం రావాల్సి వచ్చినప్పటికీ యు. 56.64 లు ఆదాయం రావడంలేదు. మాజీ జిల్లా కోర్టు నుండి దత్తం చేయబడిన పాఠశాల నిర్వహణకు సంవత్సరానికి రు. 2,34,600లు వ్యయం అగుట వలన ప్రతి సంవత్సరం సాధారణ నిధుల నుండి రు. 1,95,170 లు ఖర్చు పెడ్డ కింద ఖర్చు అగుచున్నది. అందువలన పురపాలక సంఘం ప్రజోపయోగకరమైన కార్యక్రమాల నిర్వహించలేని దుస్థితిలో యున్నది.

నర్సాపురంలో 12 మున్సిపల్ పాఠశాలలు మూసివేతకు పురపాలక సంఘం నిర్ణయం

ప్రభుత్వం విద్యా గ్రాంటులు ఇవ్వని ఫలితం

(స్వకీయ విశేషము)

నరసాపురం, అక్టోబరు 23 : నరసాపురం పురపాలక సంఘం నిర్వహిస్తున్న మాజీ జిల్లా కోర్టు 12 రెగ్యులర్ పాఠశాలలు [illegible] విద్యా గ్రాంటు [illegible] ముప్పై వేలు [illegible] 12 తేదీ నుండి పాఠశాలలు మూసి వేయుటకు పురపాలక సంఘం నిర్ణయించింది. శ్రీ చైతన్యకుమార్ లక్ష్మీరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో [illegible] మూసివేయాలని తీర్మానించింది.

పట్టణంలోని నరసాపురం పురపాలక సంఘం 11.3 [illegible] పురపాలక సంఘం గుర్తింపుతో 1971 సంవత్సరము జనాభా లెక్కలు ప్రకారం 36,177 జన సంఖ్య కల్గి యున్నది. 1956 సంవత్సరంలో ఏర్పడిన యీ పురపాలక సంఘానికి 12 స్కూలర్ పాఠశాలలుగాక మూసి పట్టిన జిల్లా కోర్టు నిర్వహణ నుండి 12 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలు ప్రభుత్వం నడుపుచుంది. స్కూలర్ పాఠశాలలకు మాత్రమే ప్రభుత్వం పూర్తి విద్యా గ్రాంటు యిస్తున్నది గాని రెగ్యులర్ పాఠశాలకు గ్రాంటు యివ్వక పోవటం కారణంగా మొత్తం పాఠశాలలో పని చేస్తున్న 145 మంది ఉపాధ్యాయులకు అయిదు మాసాల నుండి జీతాలు లేకపోవటం పట్టణంలో ఆందోళన కలమైన పరిస్థితి యింగ తయారయింది. పురపాలక సంఘం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి చేయటానికి పురప్రముఖుల ఆయత్తపడుతున్నారు. ఉపాధ్యాయులు త్వరలోనే పురపాలక సంఘంపై జ్యుడిషియల్ కోర్టులో, తమ జీతాల కొరకు రిట్ వేయటానికి సంసిద్ధులవుతున్నారని తెలియవచ్చింది.

12 రెగ్యులర్ పాఠశాలల గ్రాంటులు విడుదల గురించి చర్చించుటకు గాను, అధ్యక్షుడు కమిషనరు, మరి నలుగురు సభ్యులతో ప్రభుత్వం పద్దుకు రాయబారం జరుపుటకు సమావేశంలో తీర్మానించారు.

ప్రజలపై విద్యా పన్నుగా అర్థ సంవత్సరానికి 12వేల శాతం అదనంగా విధించే ప్రతిపాదనను ప్రస్తుతం సంఘపుల జేయస్తూ తీర్మానించారు. ప్రస్తుతం పురపాలక సంఘానికి విద్యాపన్ను ఆదాయం అర్థ సంవత్సరానికి 12వేల శాతం ప్రకారం పాలించబడుతుంది. ప్రస్తుతం పురపాలక సంఘానికి విద్యాపన్ను ఆదాయం అర్థ సంవత్సరానికి 12వేల శాతం ప్రకారం పాలించబడుతుంది. ప్రస్తుతం పురపాలక సంఘానికి విద్యాపన్ను ఆదాయం అర్థ సంవత్సరానికి రు. 23,620 లు ఆదాయం రావాల్సి వుండగా ప్రభుత్వం యిస్తున్న గ్రాంటు రు 11,810లు, కంటిబ్యాధులకు రు 4000లు, మొత్తం సంవత్సరానికి రు 39,430లు ఆదాయం రావాల్సి వచ్చినప్పటికీ యు. 56.64 లు ఆదాయం రావడంలేదు. మాజీ జిల్లా కోర్టు నుండి దత్తం చేయబడిన పాఠశాల నిర్వహణకు సంవత్సరానికి రు. 2,34,600లు వ్యయం అగుట వలన ప్రతి సంవత్సరం సాధారణ నిధుల నుండి రు. 1,95,170 లు ఖర్చు పెడ్డ కింద ఖర్చు అగుచున్నది. అందువలన పురపాలక సంఘం ప్రజోపయోగకరమైన కార్యక్రమాల నిర్వహించలేని దుస్థితిలో యున్నది.

చైనా, రష్యా పర్యటనల లక్ష్యంపై నిక్సన్ వివరణ

వాషింగ్టన్, అక్టోబర్ 23 : తాము అత్యంత భావిలో చేయనున్న చైనా పర్యటన మూలంగానగాని లేదా రష్యా పర్యటనవలనగానగాని ప్రపంచ సమస్యలన్నీ పరిష్కరింపబడి ఒక శాంతి శకం అవతరించగలదన్న పరిభ్రాంతి దేనికీ లేదు అని వాటిపై పరిశీలకులు ఆశలు పెట్టుకోనవసరంలేదు అని అమెరికా అధ్యక్షులు శ్రీ రిచర్డ్ నిక్సన్ అన్నారు.

తాము ఈ రెండు గొప్ప కమ్యూనిస్టు దేశాలకు కూడా శాంతిని అన్వేషిస్తూనే వెళ్తున్నామనుగాని తమకు అంతమాత్రాన అభిప్రాయ భేదాన్ని తొలగించగలమన్న పూర్తి నమ్మకం లేదు అని ఆయన అన్నారు.

ఒక ప్రశ్నలు సమాధానాలో ప్రసంగిస్తూ శ్రీ నిక్సన్ "తాము రష్యా చైనాలమీద చూపిన కొత్త అభిప్రాయ భేదాలన్నీ పోట్లాడుకోడం మన్నా వాటిపై సంభాషించుకోడం మంచిది అని తోచినట్లు" అని అన్నారు. తామసహాయంతో సంప్రదించి విదేశాల్లో యుద్ధాన్ని అంతం చేయాలని ఎంతగానో అభిలషిస్తున్నామని ఇటీవల జరిగిన ప్రసంగానికి ఎంతోకాలం పాటు శాంతి లభించగలదని అనుకుంటున్నామని నిక్సన్ అన్నారు. శాంతికై జరిగే కృషితోపాటు అమెరికా సైనికంగానగాని, ఆర్థికంగానగాని వెనుకబడదు అని కూడా ఆయన అన్నారు.

పంజాబ్ సరిహద్దులో ధిల్లాన్ పర్యటన

అమృత్‌సర్, అక్టోబరు 23 : లోక్‌సభ సభ్యుడు శ్రీ జి.ఎస్. ధిల్లాన్ తరన్ తరన్ నియోజక వర్గంలో సరిహద్దు పట్టణాలను, గ్రామాలను సందర్శించి బహిరంగ సభలో ప్రసంగించారు.

పంజాబ్ సరిహద్దులోని భారతీయ భద్రతా దళాల, ప్రజల నైతిక స్థాయి ఉన్నతంగా కలదని ఆయన నిన్న ఇచ్చిన పత్రికల వారితో చెప్పారు.

రైతులు వ్యవసాయపు పనులు యథావిధిగా కొనసాగిస్తున్నారని ఆయన చెప్పారు.

శ్రీ ధిల్లాన్ వెంకటర్, ఖాల్రా, అటారి, తరన్ తరన్, భికివిండ్, పఖాలను సందర్శించారు.

మంత్రి శ్రీ గోపాలనాయుడు

హైదరాబాదు, అక్టోబరు 28- రవాణా శాఖమంత్రి శ్రీ కె. గోపాలనాయుడు చిత్తూరు జిల్లాలో పర్యటించి నవంబరు నాలుగవ తేదీ ఉదయం రాజధానికి తిరిగివస్తారు.

'దినఫలం'

నవీన వ్యవహారాలకు: అక్టోబరు 24 ఆదివారం తిథి మంచిది. ఉదయం గం 9.00 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది. 25 సోమవారం తిథి మంచిది కాదు. ఉదయం గం 10.30 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

(పరిమాణాలు : అక్టోబరు 24 ఆదివారం తిథి మంచిది. ఉదయం గం 9.00 వరకు నక్షత్రం సామాన్య (కాలయోగం మంచిదికాదు.) తరువాత మంచిది. (వజ్ర యోగం మంచిది.) 25 సోమవారం తిథి మంచిదికాదు. ఉదయం గం 10.33 వరకు నక్షత్రం మంచిది. (అర్థజయోగం మంచిది కాదు.) తరువాత మంచిదికాదు. (ఉత్పాత యోగం మంచిదికాదు.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం : అక్టోబరు 24 — ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు కొంచెం శ్రమ మీద నెరవేరుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన సూచనలు వస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరిగినా, మీ కృషిని అధికారులు గుర్తించగలరు. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు వ్యర్థంగా లాభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

24-10-71 ఆదివారం

శ్రీ సం. 1893 కార్తీకమాసం 2

మేషం

ఇది వరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహిత్య కళా రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. అశ్వనీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

వృషభం

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగుండదు. రోహిణీనక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరగలదు. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కర్కాటకం

ఇతరుల నిమిత్తం మీరు శ్రమకు గురి కావలసి వస్తుంది. సాటివారితో మాట పట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. పునర్వసూ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

ఈ దినం మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసములతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. మఘానక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కన్య

కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధువులు మిత్రులను కలుస్తారు. పూర్వాషాఢ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. సత్సంగత్వం లభిస్తుంది. విశాఖనక్షత్ర జాతకులకు నిరిగిన వ

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధం

ఆంధ్రపత్రిక— ఆదివారం అక్టోబరు 24, 1971

శ్రీ మైకేల్ బుష్ — ఆస్ట్రేలియాలో వున్నప్పుడు; బీహార్‌లో యోగ శిక్షణం వున్నప్పుడు.

సంపన్న సమాజం అంటే ఆత్రృప్తి

ఈ వ్యాసం ప్రసిద్ధ యోగ కళ్ళ ఆస్ట్రేలియాలో; రెండు సంవత్సరాల కింద వ్రాశాడు. ఆ సమయం అయన వయస్సు 29 సంవత్సరాలు. సంపన్న సమాజం అని చెప్పబడుతూ వున్నదానిలో ఆయన ఏ విధంగా లోటు వుంటూవున్నది. యన తన సర్వం వదిలివేశాడు. ఇప్పు భారతదేశం యోగాభ్యాసం చేస్తున్నాడు. పూర్వాశ్రమంలో ఆయన పేరు మైకేల్‌బుష్; ఇప్పు స్వామి నిత్యబోధానంద. పూర్వాశ్రమంలో ఆయన మెటలర్జిస్టు; ఆస్ట్రేలియాలో సౌత్‌వేల్స్ రాష్ట్రంలో సిడ్నీలో వుండేవారు. ఇప్పుడు ఈ ఆశ్రమంలో బీహార్‌లోని మాంఘీర్‌లో యోగాశ్రమంలో వుంటున్నాడు.

స్వామి నిత్యబోధానంద

చెయ్యడం, ఆశ్రమస్థులాన్ని కాపాడటం, ఆఫీసు ఉత్తరాలు రాయడం, భారతీయ విద్యార్థులకు ఇంగ్లీషు నేర్పడం, సంస్కృతం అభ్యసించడం మొదలైన పనులు చెయ్యాలి.

అప్పుడు నేను చెప్పాను: "పాపం! నేను అక్కడ ఏ చెయ్యడానికి రాలేదు. నేను జీవితయొక్క లోతులను గురించి ఆలోచించడానికి వచ్చాను.

గురువు సమాధానం ఇచ్చాడు: ఆశ్రమం శ్రాంతి మందిరం కాదు. భోగాలాలసులకు విలాస స్థలం కాదు. సమాజం నుంచి పారిపోయివచ్చి, బాధ్యతలను కిక్కురించి, ఆధ్యాత్మ చింతకులమని అన్న దాగుడు పేరుతో కాలం వెళ్ళదీసేందుకు ఇది చోటు కాదు. ఆశ్రమం నీకి చోటు. నీ చేతల్లోనే జీవిత ధర్మం అర్థం అవుతుంది అప్పుడే నీ వ్యక్తిత్వం బయటికి వస్తుంది. నీలో ఆలోచనలు, భావాలు నువ్వు ముందుకు వస్తే ఎలా? అప్పుడు నువ్వు నువ్వు యొక్క దోషాలను, కాలు స్థానాలు తెలుసుకొని, కడిగివేసుకో గలవు"

నేను గురువుని నమ్మాను. ఆయన చెప్పినట్టు చేశాను. నిత్య జీవనం ఆరంభం అయింది. ప్రొద్దునే లేవడం, రోజుకు ఒక్కసారి మాత్రం మితంగా భోజనం చెయ్యడం. నారి అన్న మమ్మటు తిండి పుండటం, యోగాభ్యాసం చెయ్యడం,—ఇట్లా నంటే తెలివిడ అంబుపోయింది. ఇ రా పూట ధ్యాన ధ్యానమన్నా లేక చిత్త సరాయమన్నా సాధ్యం అయ్యేదికాదు. మనస్సులో ఏ బలమైన కోరికలు, బలమైన ఆలోచనలు లేచి కూర్చునేవి. నేను గురువుకు ఈ విషయం చెప్పి యన కన్ఫెస్లీలిగా; రెండు సంవత్సరాల కింద వ్రాశాడు. ఆ సమయం అయన వయస్సు 29 సంవత్సరాలు. సంపన్న సమాజం అని చెప్పబడుతూ వున్నదానిలో ఆయన ఏ విధంగా లోటు వుంటూవున్నది. యన తన సర్వం వదిలివేశాడు. ఇప్పు భారతదేశం యోగాభ్యాసం చేస్తున్నాడు. పూర్వాశ్రమంలో ఆయన పేరు మైకేల్‌బుష్; ఇప్పు స్వామి నిత్యబోధానంద. పూర్వాశ్రమంలో ఆయన మెటలర్జిస్టు; ఆస్ట్రేలియాలో సౌత్‌వేల్స్ రాష్ట్రంలో సిడ్నీలో వుండేవారు. ఇప్పుడు ఈ ఆశ్రమంలో బీహార్‌లోని మాంఘీర్‌లో యోగాశ్రమంలో వుంటున్నాడు.

వేలలో మనుషులు నిలవక, వాటిని తెలుస్తూ, దూరంగా, వాటి అంటుకుండా వుండు అట్లాగే శరీరానికి, భావనలకు గూడ దూరంగా, అంటుకుండా వుండు. కన్నించేది ఎప్పుడూ అటుటుగా వుంటుంది. చూసేవాడు ఎప్పుడూ శాంతంగా వుంటాడు. ఇది తి అంటులో పడు. నీ పూర్వపు హావభావలు, అలవాట్లు నాకి అంతట అవి నమసి పోతాయి."

ఈ కొత్త అ బోధంతో కొత్త జీవితంలో అడ్డాను. అ మార్గం దీర్ఘమైనదే వుంది. నేను తొందరగానే పెరిగాను. ధ్యానం దాని అంతట అది అబ్బుడం మొదలు పెట్టింది. దీంతో పోలిగా వుంటోంది. వాలోని విరుక్త చిత్తంలో అనభిజ్ఞాత దేశాలలోకి చొరబడుతున్నది. జీవితపు లోపలి లలుపులు తెరుచుకుంటున్నాయి. నాకు అందరికీ ప్రేమించడం తెలిసింది. ముందులు లేని ఆలోచనల చేయడము అన్నాని గురించి తెలియడము. శ్రద్ధన సాధించడము తెలిసింది. విస్మృతమైన కర్మను ఆచరించడంలో వున్న ఆనందం అనుభవించాను. యోగం ఇందుకే ఒక ఇంటి నుండి మరో ఇంటికి, ఒక దేశం నుంచి మరో దేశానికి ప్రాకి పోతున్నది.

యోగం అన్నదానికి ఒక సందేశం వుంది. శరీరము, మనస్సు, ఆత్మ వున్న అందరికీ అది సందేశం ఇస్తుంది

కొంతకాలం గడిచిన తర్వాత నేను సన్యాస ఆశ్రమం స్వీకరించాను. స్వామి అన్న బిరుదు నాకు వచ్చింది సన్యాసం అనగా ఒక ప్రయోజనం కోసం అంకితం అయిపోవడం, ప్రతి సన్యాసి ఒక ప్రతిజ్ఞ తీసుకొని, దానిని తన జీవితం అంతటా పాటిస్తాడు. స్వామి అంటే మనస్సును శాసించిన వాడు, మనస్సుకు తాళ్ళవాడు అని అర్థం. ఇతరులు మనస్సుల దిద్దగలిగి, ఇతరుల పనుకణాలను మార్చగలిగి వుండే సద్ధతిని గూడా సన్యాసి మనస్సులకు చెప్పాలి. అది అతని కర్తవ్యం అన్ని మతాలను, తత్వాలను, జాతులను అనుభవించాలి. ఇతరులలోని మంచిని పోషించాలి. ఇది ఒక కొత్తరకం ఆలోచన పద్ధతికి దారి తీస్తుంది.

మన అందరిలోనూ విశేషం అన్నది దాగి వుంది.

దానిని ఇది పైకి తెస్తుంది.

నేను గ్రామం నుంచి దూరం అయిపోయాను. నాకి అమకోవడం లేదు. నాలో మార్పు సంభవించిందని అనుకుంటున్నాను. పాత నేర్పు.

యోగమార్గానికి మంచిసిద్ధి

యోగ శిక్షణం మానుకోవడం ప్రపంచంలో చాలా తేలికైన పని. నేను కొన్ని వేలసార్లు అలా మానేశాను అని మార్క్ట్విన్ అన్నాడు.

పశ్చిమ జర్మనీలో డా. రాబర్ట్ ఫ్రిట్జ్ ఎందుకు—అనగా యోగశిక్షణం మానడానికి అన్ని ప్రయత్నాలు అనవసరమనిభావిస్తున్నారు. యోగశిక్షణ చేసేవారు నికోటిన్ బాధను దిలించుకోవాలి అంటే, వారికి అందులో నిజంగా శ్రద్ధ వుంటే ఆపని చేయడానికి అన్ని వేలప్రయత్నాలు అనవసరమని ఆయన అంటున్నాడు.

డా. ఫ్రిట్జ్‌లాడ్ హాంబర్గ్ నివాసి. అక్కడ ఆయన రాదాపు 200 మంది యోగశిక్షణ వాళ్ళకు తన వద్దతిలోని యాదార్థ్యాన్ని రుజువు పరచటానికి గట్టి ప్రయత్నం చేస్తున్నారు.

ఈ విషయాలను ఆయన ఇక్కడ జరిగిన ఒలింపిక్ ధూమపాన విరోధ మహోత్సవంలో నొక్కి వక్కాణిస్తూ చెప్పారు. ఈ సభకు ప్రపంచంలో అన్ని ప్రాంతాలనుంచీ కూడా హేమాహేమీలైన వైద్యులు హాజరైనారు. ఈ సభలో మాట్లాడిన వారిలో ఫిలడెల్ఫియా అవుషధ విభాగం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ లూథర్ టెర్రీ కూడా వున్నారు. ప్రొఫెసర్ టెర్రీ నివేదిక విషయం అందరికీ తెలిసిందే. కొన్ని సంవత్సరాల క్రితం ఆయనను నివేదికను తయారు చేశారు. అందులో ఆయన ధూమపానం చేయనివారికన్నా, ధూమపానం చేస్తూండేవాళ్ళు పెందరాళే చనిపోతారని రుజువు చేశారు.

సిగరెట్లు తాగడం వల్ల వున్న ప్రమాదాన్ని గురించి ఇప్పుడు ఎవరికీ ఏ అనుమానమూ లేదు. అయినప్పటికీన్నీ చాలా మంది ఇంకా సిగరెట్లు తాగుతూనే వున్నారు. ముఖ్యంగా యువజనాలాలో ఈ ధూమపానం ఎక్కువగా వున్నది. దాదాపు సగం మందికిపైగా దమ్ము కొడుతూనే వున్నారు. కోటిన్‌వల్ల భయం గాని, దానిని వివరణామాలుగాని,ఆ వివరణామాలవల్ల భయంగానీ ఆ వ్యసనం ముందు పని చేయటం లేదు.

ఎవరో కొందరు తప్ప నీ మనిషి కూడా ఒక్కసారి పొగ త్రాగడానికి అలవాటు పడిన తర్వాత తనంతట తాను గానీ నివర్జించలేడని గణాంకాలు ఎప్పుడూ కనిపెట్టారు. అందువల్ల ఆ వ్యసనాన్ని మాన్పించాలి అంటే ఏమి చేయాలో ఆలోచిస్తున్నారు. పథకాలు కూడా తయారు చేస్తున్నారు.

సిగరెట్లు త్రాగటం వల్ల ఏమేమి నివారణామాలు సంభవిస్తాయో ఈ పొగ త్రాగే వాళ్ళకు చూపించినట్లయితే వారు ఇక ఆ పొగ త్రాగడం జోలికి పోరని కొంతమంది అభిప్రాయ పడుతున్నారు.

మరికొందరు నేను పొగత్రాగను, నేను పొగ త్రాగను అని ఆదే పనిగా మంత్రంలాగా అనుకుంటూ వుండమని, అట్లా చేస్తే ఆ వ్యసనం చాలా వరకూ తగ్గుతుందని సలహాలు ఇస్తున్నారు. ఇటువంటి పద్ధతి వల్ల తనలో సిగరెట్లు త్రాగాలి అనే కుతిపూర్తిగా రహిత మైపోయిందని ఒక స్త్రీ చెప్పిందట. ఆవిడ నడుస్తూ వున్నప్పుడు కూడా నేను సిగరెట్లు

శ్రీ ఆల్ఫ్రెడ్ బెహర్

త్రాగను, నేను సిగరెట్లు త్రాగను అని పాటగా పాడుకుంటూ పోయేదిట.

మంచినడకవల్ల కూడా సిగరెట్లు వ్యసనం తగ్గవచ్చునని కొందరు డాక్టర్లు భావిస్తున్నారు. రోజుకు మూడుసార్లు గట్టిగా షికార్లు చేస్తే సిగరెట్లు పొగతో పొగమారే పూపిరి తిత్తులకు ముమ్మరంగా ప్రాణవాయువు కొట్టుకుని అ దుమ్ము వదిలి పోతుందని అంటున్నారు.

పొగత్రాగే వాళ్ళకు మంచినీళ్ళ వైద్యం కూడా ఒకటి వుంది. పొగత్రాగటం మానడానికి ప్రయత్నం చేస్తూవున్నప్పుడు ఆ ప్రయత్నం ప్రారంభించిన మొదటి 24 గంటలలోనూ ఆరు గ్లాసులు మంచి నీళ్ళుగాని లేక ఆరు గ్లాసుల పళ్ళరసం గాని త్రాగితే శరీరంలో చేరివున్న నికోటిన్ అంతాకూడా కడిగివేయ బడుతుందని చెపుతున్నారు.

డా. ఫ్రిట్ వలపో ఈ సందర్భంలో అన్నారు. సిగరెట్లు మానివేయడానికి ప్రయత్నం మొదలు పెట్టినవాళ్ళు కడియూరం దగ్గర పెట్టుకొని 60 సెకన్లు నూరి, అప్పుడు సిగరెట్లు త్రాగాలన్న ఖుర్తి అనిగితే ఒక గ్లాసుడు మంచినీళ్ళు త్రాగెయ్యాలి, ఆ తర్వాత ఒక నిముషం చూసి, మళ్ళీ త్రాగాలని పిస్తే, మళ్ళీ మంచినీళ్ళు త్రాగాలి, ఇలా చేస్తూపోతే సిగరెట్లు త్రాగాలన్న కుతి క్రమంగా తగ్గిపోతుందని ఆయన అంటున్నారు.

సిగరెట్లు త్రాగే వాళ్ళకు దాదాపు వుండే నికోటిన్ మంచి హానికరమని ఇప్పుడు ఆ విషయాన్ని డాక్టర్లు కూడా అంగీకరిస్తున్నారు. అంటే ఈ హానికరం పట్టి భ్రాంతి అని, ముందులభించిన కాస్త హానికరమో తరువాత చాలా నీరసాన్ని కలిగిస్తుందని డాక్టర్లు నిర్ణయించారు. ఈ నీరసం రాకుండా పొగ త్రాగేవాళ్ళు ఇంకో సిగరెట్టును తీసుకోవడం, త్రాగడం అరుగుతుందని, అట్లాగే అరిగి అరిగి గొంతు త్రాసుడు అలవాటు అయిపోతుందని వీరు చెపుతున్నారు.

పొగత్రాగేవాళ్ళు తాము చాలా కాలం నుంచీ త్రాగుతూనే వున్నాం కాబట్టి ఇప్పుడు మానివేసినందువల్ల వచ్చే ప్రమాదం ఏమీ వుండదని అంటూ వుండటం వుంటుంది. పొగ త్రాగటం వల్ల వచ్చే దగ్గు, నికోటిన్ అరిగిన తరంలో చేరటం వల్ల వచ్చే ఇతరమైన బాధలు దివ్యే వుంటాయి. చాలా కాలం నుంచీ పొగ త్రాగుతున్నవారు అంతకాలం తర్వాత మానివేయడంవల్ల బాధలు తప్పవు. తాయా అని ఆలోచించాలి అన్నారు.

కాని వైద్యుల అభిప్రాయం ఇంకోవిధంగా వుంది. మనుష్యుని శరీరం సహజాన్నిచ్చింది కాదు. ఆ శరీరంలో అద్భుతమైన శక్తులు వున్నాయి. నిజానికి ఇట్టివంటి శక్తి శరీరానికి ఇవ్వడం వల్ల శరీరానికి అపచారాన్ని అంటూ వచ్చిన అనారోగ్యాలు ఇవి కలిగి అపచారాన్ని అంటూ వచ్చిన అనారోగ్యాలు ఇవి కలిగి అధిగమించి నిర్మలంగా గలిగిన శక్తిని కలిగివుంది. అందువల్ల ప్రస్తుతం సరకూ ధూమపానం చేస్తూ నమ్మున్న వారు కూడా శక్తిని నిరుత్సాహపడ నవసరం లేదు, అప్పుడు కూడా పొగత్రాగడాన్ని ఆపివేసి, ఆరు జీవితాన్ని కొనసాగించేటట్లు చేసుకోవచ్చునని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

అది ధూమపానం వల్ల ఎలాంటి శక్తికి అంగవైకల్యం సంభవించిందని, అదేమి అని వైద్యులు నిరూపించగలిగి ప్రకటిస్తున్నారని డా. ఫ్రిట్జ్ ఒక ఉదాహరణం చెప్పారు.

ఉదాహరణకి అయిన ధూమపాన నిరోధక వైద్యాన్ని చేపట్టి, దానిని అవగాహన చేసి, అనతి కాలంలో పొగపట్టడాని, ఆ తరువాత పనిలోకి వెళ్ళడం ప్రారంభించాడని ఆయన తెలియజేశారు.

—ది జర్నల్ ట్రిబ్యూన్ సౌజన్యంతో.

నోబెల్ బహుమాన గ్రహీత

డా॥ సదర్‌లాండ్: ఆయన పరిశోధన

జీజ్ఞాస, అవసరం దజ్ఞాసే—మానవజీవితం కనిపించే తీరు తెన్నుల గూర్చి తెలుసుకోవాలనే గాడమైన కోర్కె ఒక అమెరికన్ వైద్యశాస్త్రజ్ఞుడ 1971 నోబెల్ బహుమానాన్ని అందుకొనటానికి దారితీసిన శరీర వైద్యశాస్త్ర పరిశోధనలు చేసేలాగా ప్రేరేపించింది.

డాక్టర్ విల్ దబ్ల్యు సదర్‌లాండ్, జూనియర్, హోర్మోను అనబడే శారీరక రసాయనాలు గూర్చి 25 సిళ్ళ కాలం తన పరిశోధనలు ప్రారంభించినప్పుడు ఏ ఒక్క నత్యేకమైన వ్యాధి చికిత్సకు గానీ, నిరోధానికి గాని లేదా ఆరోగ్యాభివృద్ధికి కొత్త పద్ధతి కనుక్కోవాలని కానీ ప్రత్యేక యోచన అంటూ ఏదీ ఆయనకు లేదు.

డాక్టర్ సదర్‌లాండ్ ఆయం సాధించాడు. ఏ లక్ష్యంతో తాను పరిశోధనకు పూనుకున్నాడో అది సాధించాడు. స్టాక్ హోమ్‌లో ఈ నోబెల్ బహుమానా బిక్షే గారోలిన్స్కా మెడికల్ ఇన్‌స్టిట్యూట్, (స్వీడన్) ఆయన కృషిని గుర్తించింది.

వివిధ హోర్మోనులు తమ ముఖ్య విధులను నిర్వహించే పద్ధతి ఏమిటో తెలిపినకు ఒక యక్షప్రశ్నగానే ఉంటూ వచ్చింది. డాక్టర్ సదర్‌లాండ్ కృషి ఫలితంగా అది నివేసే పద్ధతిని స్పష్టంగా ఈనాడు అవగాహన చేసుకో గలుగుతున్నాము అని డాక్టర్ సదర్‌లాండ్‌ను ఆ బహుమానానికి ఎంపికచేస్తూ ఆ ఇన్‌స్టిట్యూట్ తన ప్రకటనలో తెలియజేసింది.

అయితే ప్రకృతిని గూర్చిన ఈ మౌలిక అవగాహనలు సైన్సు — వైద్యశాస్త్ర చరిత్రలో తప్పక ప్రయోజనకారి కాగలవని చెప్పడం మినహా ఈ అవగాహన స్పష్టంగా నిక్కడకు దారితీసేది అప్పుడే ఊహించ లేము.

ఎంత త్రుంచి, డొంకతిరుగుడుగా చెప్పినా డాక్టర్ సదర్‌లాండ్ ఇట్లా అన్నారు: ఈ పరిశోధన ఉపాంగంగా, ఈ మార్గంలో నిక్కడో ఒకచోట ఒక కొత్త మేలైన చికిత్సావిధానం రూపొందవచ్చునని ఆశించడం అవాస్తవికం కాదనే అవిశ్వసించింది.

హోర్మోన్లు దేహంలోని వివిధ అంగాలలో, గంధాలలో అయి ఉన్న పాయువికి ద్రవ్యాలు. రక్తప్రవాహంలోనూ, ఇతర శారీరక ద్రవదార్థాలలోనూ ఇవి కలిసి పోయి ఎక్కడ అంగాలలోకి పోయి వాటిని నిరంతర నియంత్రణగా పనిచేయించటమో లేక అటువంటి ఇతర ఫలితాలేవో కల్పిస్తాయి.

ఈ విధంగా హోర్మోన్లు దేహంలో, వివిధ అంగ నిత్యంగాలమధ్య సమన్వయపరిచే సాధనాలు అని చెప్పవచ్చు.

సెంట్ లూయిస్ (మిస్సౌరీ) లో పరిశోధకర్తగా ఉంటూ డాక్టర్ సదర్‌లాండ్ ఉటువంటి 1940 దశాబ్ది ఆరంభంలో హోర్మోన్లపై పరిశోధన ప్రారంభించారు. ఇతర పరిశోధకులు ఉపేక్షించి వదిలేసిన అంశాన్ని ఆయన గుర్తించారు. కణాలను తరచు పరీక్షించగా అవి తమ గుణాలను నిరవేర్చేటప్పుడు నిరంతరం చేసేది హోర్మోన్లు కాదు, హోర్మోన్ల కన్నా భిన్నమైన వృత్తరూపంలో ఉండే ఎ, ఎమ్, పి అనే మరో పదార్థం—ఉన్నదని ఆయన గుర్తించారు.

కావలసిన ఎమ్ పి వృత్త రూపాలను ఉత్పత్తి చేసే హోర్మోన్లను ఆయన కనుక్కొన్నారు— అయితే కొన్ని సందర్భాలలో ఈ ఎ ఎమ్ పి చక్రమే హోర్మోన్లను పురికొల్పేటట్లు ఆ క్రమం దాదాపు తల్లకిందులవుతుంది. ఎమ్ ఇంకో విడోనాన్సైక్లిక్ మోనోఫాస్ఫేట్ అని అర్థం. దీని కణంలో ఎంతో ఉన్నతంది.

కుమ్రు ఇంకో మనకార్యాన్ని సాధించాడు. సంగీతపు పాటలో 'అవాలి' పాటలని వున్నాయి. వాటిలో ఆయన పరిశ్రమించాడు. వాటిని జవరంజకం చేశాడు.

'ఖయాల్' పద్ధతి సంగీతం ఆయన ఉపజ్ఞామేనని గూడా అంటారు. నిజం, అందుకు ఆయన మారం చేశాడని అనవచ్చు. విందు నేత ననేగా, ఇవాళగానవద్ధతిలోనే ఖయాల్ లక్షణాలు, దోరణులు మిడి పనాయి.

అంశాలు వృత్తరూపంలో ఉంటాయి గనుక ఎ ఎమ్ పి చక్రం అనే మాట వచ్చింది. డాక్టర్ సదర్‌లాండ్ 1956 లో తన పరిశోధన ఫలితాన్ని తెలియజేయగా వైద్య రంగంలోని సహచరులు పెద్దవి విరవి ఆయన్ను విమర్శించారు. ఈ తర్వాత పదేళ్ళలో, అటు రెండు ఈ ఎ ఎమ్ పి చక్రక రూపాలు దాదాపు ప్రతిజీవ నవాలను స్పష్టంగా రుజువు చేసేలాగా అది జాగ్రత్తగా రూపొందించి నవిధానంతంగా నిర్వహించిన ప్రయోగాలను ఆయన పరుగుగా చేశాడు. ప్రతి జీవకణంలో అత్యల్ప ప్రమాణంలో ఈ ఎ ఎమ్ పి చక్రం ఉంటుందని, ఈ కణం జీవంతో ఉన్నంతకాలం అది తన ప్రభావాన్ని చూపుతుంటుందని ఆయన చూపాడు.

ఏలో అది వాయామాత్రంగా ఉంటాయి. అంటే ఆపదమప్పకం ఏ కణాలను అదుపులోపెట్టేది అనే సమా అని సదర్‌లాండ్ తన పరిశోధనలగూర్చి వివరించారు.

అనతికాలంలోనే ఈ ఎ ఎమ్ పి చక్రం ఉనికి నేది జీవపరిశోధనలో ఒక ముఖ్య అభివృద్ధి గా గుర్తింపుకు వచ్చింది. దీనిపట్ల శక్తి విరిగా పుట్టుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఎ ఎమ్ పి చక్రంపై దాదాపు రెండు వేల మంది శాస్త్రజ్ఞులు పరిశోధనలు సాగిస్తున్నారు. కొత్త మందులు, తర వ్యాధినిరోధక మార్గాలు

(6 వ పేజీ చూడుడు)

అమీర్ ఖుస్రూ- షేహ్‌తార్

సారంగదేవునికి కొంచెం ఇటుగా సంగీత వేత్తలో ఎంకో మహాపండితుడు అమ్మిన వాడు.ఆయన మంచివేత్త, మంచి కవి కూడా అంటుడు. పేరు అమీర్‌ఖుస్రూ, అతని పాండిత్యం సాటిలేనిదనంటారు. మహ్యంగాసంగీతంలో ఆయన స్వయంగా మంచి గాయకుడు. అన్ని కాక,ఆయనకవి. రాజకీయవేత్త, అతను అ దానికి పారసీక జాతీయుడు. భారతదేశంలోనే పుట్టి, భారతదేశంలోనే పెరిగాడు. సుల్తాన్ ఆలా ఉద్దీన్ ఖిలీ దివాణంలో వుండేవాడు. ఆతనికి అక్కడే సంగీతవేత్తగా పేరు వచ్చింది. ఆ దివాణంలో అతను ప్రసిద్ధ గాయకుడు.

సంగీతం ఆయన ప్రజ్ఞను, ఒకరిని అనుకరించడంలో వున్న ఆయన నేర్పును చూచి అంతా ఆయన్ను 'శ్రుతిధరుడు' అన్నారు. ఎటువంటి ధ్వనిని అయినా వరే అనుకరించి పల్కగల వారిని అ పేరుతో పిలుస్తారు. ఆ శబ్దం సంగీతమే అయివుండాలని లేదు.ఎటువంటిధ్వని విలయిన అనుకరించవచ్చు. ఒక్క సారి ఒక ధ్వని వంటే, దానిని ఆయన అట్లా పాట్లు పోకుండా పలికేవాడట.

ఆయన కాలంలో అమీర్ఖుస్రు పాలా ప్రసిద్ధ మన్నవి. పెద పదవులలో వున్న వాడుమ్మా అవడంచే చరిత్రకారులు ఆయన్ను చాల పెద చేసి చెప్పారు. ఆయన సన్నో గొప్ప మనుజ నేతలు. చరిత్ర కారులు ఆయన నేనినని, చెయ్యనిని కూడా ఆయనకి అంటగడుతూ వచ్చారు. అది ఎటా వున్నా అమీర్ ఖుస్రు వాద్య పరికరాలలో దివ్యో కొత్త సొగసులను ప్రవేశ పెట్టాడు. ముఖ్యంగా సితార్ ఖుస్రూ ఉపజ్ఞకం అంటారు. అప్పుడు మనం ఎన్నో రాగాలు వింటున్నాము. వాటిలో చాల ఆయన సృష్టించాడు అంటారు. సంగీతంలో అనేక పాటలు వున్నాయి. వాటిలో కొన్ని ఆయన కల్పించినవి అంటారు.

అమీర్ ఖుస్రు కాలానికి ముందే సితార్ అన్ని వాద్య పరికరం వున్నదని పండితులు విశ్వసిస్తున్నారు. అది అ నేక రూపాలలో ఆకారాలలో భారతదేశంలో వివిధ ప్రాంతాలలో ఆయన కాలానికి ముందే పూర్వం నుంచి గూడా ఉపయోగించ బడుతూ వచ్చినట్లు చెబుతారు. దానిని 'త్రితంత్రి' వీణ మూడు తీగలువున్నది అని చిత్రపటాల వీణ తీగలు వున్నది—అని., లేక పరివాదిని అని అంటూ వుండేవారు.

ఒక్కవిషయం మాత్రం ఇక్కడ అంగీకరించాలి. పైన చెప్పిన వాద్య పరికరాలలో అమీర్ ఖుస్రూ—కొన్ని మార్పులు చేశాడు. ఆ మార్పుల వల్లనే దానికి కొత్త పేరువచ్చింది. దానిని అప్పుడు 'షేహ్—తార్' అన్నారు. అది పారసీకపు మాటు. మూడు తంత్రులు కలది అని అర్థం.

ఖుస్రూ ఇందులో చేసిన మార్పులలో ముఖ్యమైనది—తీగల పరిమాణం. ఆ తీగలను ఆయన ప్రతిలోమక్రమంలో ఏర్పాటు చేశాడు. ఇప్పుడు సితార్ పద్ధతి ఇట్లా వుంటుంది. ఈ కొత్త రూపాన్ని దానికి ఖుస్రూయే సంతరించాడు.

వీణ వుంది. దాని తీగలు అప్పుడు గూడా పూర్వం వున్నటే వున్నాయి. లోపలమంచి పైకి వున్నట్లు వున్నాయి. అనగా ప్రధానమైన వాదనతంత్రిలోపలగావుంటుంది. తక్కిన తంత్రులు వాద్యగాడు ఆ వీణను పట్టుకున్నప్పుడు అతని చేతికి, మణికట్టుకు వైపువుండే ఆ వీణ యొక్క భాగంలో వుంటాయి.

సితార్‌లో అమీర్ ఖుస్రు చేసిన మార్పు ఒంటో వుంది. అవి పెట్లుకు సంబంధించిన మార్పు. తార్‌లో పెట్లు కదులుతాయి. వీణ మొదలైన వాద్యపరికరాలలో ఈ పెట్లు కదలవు. స్థిరంగా వుంటాయి. మైనం పెట్టి దానిని అంటించి అట్లావుంచేస్తారు. దానిని కదిపేందుకులేదు. అమీర్ ఖుస్రూ వానికి పట్టుదారాలు అమరాడు. ఆ దారాలను సితార్ మీనుక తట్టువ పద్ధ పెట్టాడు. ఆ ముడులను సితార్ అంటం దగ్గర వేస్తారు. ఇట వంటి ఏర్పాటులో ఆ ముడులను, వానితోపాటు పెట్లను వాద్యగాడు అటూఇటూ కదుపవచ్చు.

ఈ పద్ధతిలో కొన్ని పెట్లను తీసివేస్తే తక్కినవి ఇత్తవు పెట్లు, వీణ భాగాలుక విభజితం అవుతాయి. స్వరమేళకు తగినట్లు ఆ విభాగం వుంటుంది. అర్ధస్వరాలు,పూర్ణస్వరాలు—ఇట్లా వివిధ పరిణామాలలో ఆ స్వరాలను పల్కించడానికి పెట్లను అందుకు అనుగుణంగా ఎగువకు దిగువకు కదిపితే సరిపోతుంది.

అమీర్ ఖుస్రు కాలానికిముందు మార్గ సంగీత ప్రబంధాలు—ధ్రువప్రబంధాలు సంస్కృతంలోనే వుండేవి. సంస్కృతాన్ని దేశ భాష అంటారు. అది గీర్వాణి, దేశంలో శాస్త్రాలు ఆ భాషలోనే వున్నాయి. ఆ భాష సంగీత రచనకు పనికి రాదు. ఆ భాష సంగీతము, విజ్ఞానశాస్త్రము, శిల్పము, అయుర్వేదము, భారతీయమైన సంస్కృతి—వీటికి సంబంధించి అన్ని గ్రంథాలు సంస్కృతంలోనే వున్నాయి. ఏ విషయం మీద అయినా సే—సంస్కృతంలోనే గ్రంథరచన సాగేది. ముఖ్యంగా శాస్త్ర గ్రంథాలు సంస్కృతంలోనే వుండేవి. ఒక ఏళ్ళై సంవత్సరాల క్రితం వరకు గూడా ఇది ఇట్లాగే సాగింది.

అమీర్ ఖుస్రు అక్కడ ఇంకోమార్పు తెచ్చి పెట్టాడు. అతని కాలంనుంచి ధ్రువ ప్రబంధాలు సంస్కృతంలో గాక, ప్రజ భాషలో ప్రచారంలోనికి వచ్చాయి. ప్రజ భాషలో ఆ పాటలు రచించ బడుతూ వచ్చాయి. సంగీత భాష మారింది. ఈ ప్రజభాష అన్నది హిందీ భాష బేదులో ఒకటి. బుదుర, బృందావనం మొదలైన ప్రాంతాలలో ఆ భాష వుండేది. ఆ భాష సంగీత రచనకు పనికి వచ్చింది. ఆ తర్వాత ఇంకా ఎన్నో పాటలు రచించ బడినవి. ఇప్పుడు ఈ ప్రజభాషలోనే వున్నాయి.

ఇంకా ఇంకా ఎన్నో పాటలు రచించ బడినవి. ఇప్పుడు ఈ ప్రజభాషలోనే వున్నాయి.

వారఫలాలు

24-10-1971 ఆదివారం మొదలు 30-10-1971 శనివారం వరకు

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం)

అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. పుణ్యకార్యాలు చేస్తారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృషభం:

(కృ 2,3,4 పా, రోహ, మృ 1, 2 పా

కొన్నివ్యవహారాల్లో ఆందోళన కలుగుతుంది. ప్రయాణాల్లో శ్రమకు గురి కాగలరు. ఆరోగ్యం బాగుండదు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. వారం మధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. బంధువులకు సహాయం చేయగలరు.

మిథునం:

(మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాటి వారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో వృత్తివ్యాపారాల్లో వ్యతిరేకత యేర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు కలుగుతాయి. వారం ఆఖరుకి వృత్తుల్లో నూతనావకాశాలు లభిస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

కర్కాటకం:

పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష

వృత్తిలో క్రమబద్ధత అనుకూలత లభిస్తుంది. సాటి వారితో మాటపట్టింపులు తగవు. కోర్టు వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. వారం ఆఖరులో నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. మీ వాక్చక్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించి పెడుతుంది.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతనవిషయాలను తెల్సుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి వారం మధ్యలో రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. వారం ఆఖరులో ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరగలదు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1 2 పాదాలు

అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. సాటి వారిలో గౌరవం లభిస్తుంది. కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బందినికలిగిస్తుంది. వారంమధ్యలోవృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో వ్యాపారంలో సాటివారి పోటీ పెరుగుతుంది. కోర్టు వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

తుల:

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1 2 3 పాదాలు)

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం అనిస్తుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగాఉంటాయి, కొన్ని వ్యవహారాలో ఆదాయంకంటే అదాయపు అధికంగా ఉంటుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలు వస్తాయి.

వృశ్చికం:

విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష)

అన్ని వ్యవహారాలను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయోజనం గల పనులు యేర్పడతాయి. అనుకూలవార్తలను వింటారు. అధికారుల వలన జరగవలసినవ్యవహారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు బాగుంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు.

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తర 1 పా)

అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి, వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాటి వారిలో గౌరవం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. ద్యావైజ్ఞానిక రంగాల్లో మీకృషి రాణిస్తుంది. వారంమధ్యలో వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సజ్జన సాంగత్యం అభిస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1. 2 పాదాలు)

ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్ముడం తగదు. ఆరోగ్యం బాగుండదు. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. పుణ్యకార్యాలు చేస్తారు. వారం మధ్యలో వృత్తివ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. ప్రయాణాలు వస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. అధికవ్యయం జరుగుతుంది. వారం ఆఖరులో నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. మీ వాక్చక్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించి పెడుతుంది.

మీనం:

(పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు సహాయం చేస్తారు. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసినడబ్బు సమయానికి అందుతుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులోమీ శ్రమకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. అనుకూలమైన వార్తలను వింటారు. మీతాలూకు వస్తువులు పోయే సూచనలు ఉన్నాయి.

--మహేష్

ఏజంటు కావలెను

అత్యంత ఆకర్షణీయమైన కమీషనుతో మీద 1972 కాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంటు కావలెను.

క్యాలెండర్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్,
నం. 6, ఫస్ట్ ఫ్లోర్, (స్టేట్‌బ్యాంక్ సమీపం), ఢిల్లీ—6.

దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము



హస్త్రప్రయోగం, అవయవము చిన్నదగుట, అమరకాలమందులనందక్కు, అక్కసు మ. నిపుంసకత్వము, ఉబ్బసము (దమ్ము) బోదకాళ్ళ కుష్ఠు, బొల్లి, శిరస్సార్మవాయువు, కడుపు నొప్పి, నెవుడు పాస్త్రి ద్వారాకూడా చికిత్స చేయబడుతుంది. శ్రీబాలాజీ వైద్యశాల, డా. వి. కుమార స్వామిదేవర, టూటౌన్ బంగారు రోడ్, తెనాలి. ఫోన్ నెంబరు 551.

మూలవ్యాధికి
సూర్యాస్ వర్మ బిళ్లలు
వెంటనే పనిచేయును
శ్రీ సూర్య ఆయుర్వేద నిలయం.
పిఠాపురం. ఆంధ్ర.

అన్ని మందుల షాపులలోను దొరకును.

ఋతుక్రమం అలస్యమైతే ?

విచారపడవద్దు ప్రఖ్యాతగాంచిన "దేవిపిల్సు" వాడండి

"దేవిపిల్సు ముఖ్యంగా అలస్యమైన క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును

DEVI PILLS
INDICATED IN DELAYED SCANTY PAINFUL & REDUCED MENSES

1. అన్ని సందర్భములలోను క్రమమును, పరిమాణమును రాదు చేయును.
2. ప్రత్యేకమైనవి కనుక ఎప్పుడైనను వాడగలము.

FULL COURSE 28 TABLETS Rs 11/-
HALF COURSE 14 TABLETS Rs 6.50

ప్రతిచోటలభించును

SEENU & Co., MADRAS-81

Available at all leading Chemists & Druggists.

శే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి
"మేల్ మాయిల్ మందు"
నల్లరంగు, యెర్రరంగు, పొడలు, దద్దులు, గజ్జి మరియు చెడ్డనీరు స్రావించినందున ఏర్పడు వివిధ పుట్టింపు రణములు మొదలగు దీర్ఘకాల వర్మరోగములకు ఉత్తమ నివారిణి

సిద్ధ డాక్టర్ శే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
5/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.

డార్విన్ తప్పుటడుగు వేశాడా?

శ్రీ పి జార్జ్ అలీఖాన్

ఆంధ్రదేశంలో సాగుబడి భూమిలో సుమారు 73 శాతం వర్షాధారముపైననే సాగు చేయబడుచున్నది. వర్షపాతము దాని పరిమితి, వివిధ రకములైన నేలలు, వాటి సారము, వ్యవసాయపద్ధతులు మన పంటలు బాగుగా పండుటకు, పండకుండుటకు మూల కారణములై యున్నది. రాయలసీమలో ముఖ్యముగా వర్షభావమువలన పంటలు బాగుగా పండుటలేదు.

అనంతపురము జిల్లాలో ఎర్రనేలలు విస్తీర్ణము ఎక్కువ అని చిత్రీకరముగా తలుస్తారు. ఇప్పటి భూమికోత విపరీతముగా గాలులవలన ఎక్కువగా వున్నది. దీని వలన భూమిపైభాగమున వున్న సారవంతమైన మట్టి పోవుచున్నది. అందుచే భూమికోత నరికట్టుటకు, తేమను నిలువ చేయుటకు తగిన పద్ధతులు, ఎర్రనేలలందు బాగుగా పెరుగు పంగడములు కనుగొన వలసిన అవశ్యకత యున్నది.

పరిశోధన స్థానచరిత్ర

వ్యవసాయ పరిశోధన స్థానము 1964లో అనంతపురమునకు 13 కిలో మీటర్ల దూరములో రేకుల కుంటవద్ద స్థాపించబడినది. దీని ముఖ్యోద్దేశ్యము మేమనగా భూమికోత నరికట్టుట. తేమను నిలువచేయుట. 1967 లో చిరుధాన్య పరిశోధనపథకము ధర్మవరము నుండి ఇచ్చటకు తరలించబడినది. భారత వ్యవసాయ పరిశోధనమండలివారు 1971లో మెట్టసాగునకు పనికివచ్చు పంటలను, వంగడములను ఉత్పత్తి చేయుటకు దేశమంతటిలో 24 కేంద్రములు స్థాపించియున్నారు. ఇందులో అనంతపురమొక భాగముగా తీసుకొనబడినది.

ఈ పరిశోధన స్థానము విస్తీర్ణము 112 హెక్టార్లు. పరిశోధన స్థానము యొక్క భూములు రాయలసీమ యందలి ఎర్రనేలలను పోలియున్నవి. నేలకోత నరికట్టుటకు, తేమను నిలువ చేయుటకు సమతలపుగట్టు, శాస్త్రోక్తముగా చేయబడినవి. ఈ పరిశోధన స్థానము ఫలితములు వలన సుమారు 1.16 మిలియన్ హెక్టారు భూమి లాభమును పొందును.

పరిశోధన స్థానముయొక్క ఉద్దేశ్యము

1. కొత్త పంటలను రకములను వాటి అనుకూలతను పరిశీలించుట.
2. నూతన వ్యవసాయ పద్ధతులవలన తేమను వృథాపోకుండా వుపయోగించి దాని వలన అధిక పంటను పండించుట.
3. భూమిని సారవంతము చేయుటకు కావలసిన ఎరువులు, ఏవిధముగా వేయవలెనో పరిశీలించుట.
4. భూమి ఎక్కువ నీరు తీసుకొనునట్లు చేయుట. ఎక్కువగా తేమను నిలువచేయునట్లు చేయుట. ఈ రెండింటిని సమ్మేళన పరచి అధికముగా పంటను పండించుట.
5. పంటల పెరుగుదలకు వాతావరణము నకు మధ్యగల సంబంధమును సమయోగించి పంటలు నిర్ణయించుట.

పరిశోధన ఫలితములు

1. సమతలపు గట్టు, వేయుట మరియు ఏటవాలు పాయిదము అడ్డముగా దున్నుట వలన మామూలు పద్ధతికంటే ఎక్కువ దుక్కు యోగము. దీని వలన 13 శాతము పెరు శనగలోను, 14 శాతము జొన్నలోను ఎక్కువ పంట వచ్చినది.
2. 1.57 శాతము ఏటవాలుగల పొలములో సమతలపు గట్టుమన్న మారము 49 శాతము పెరుగుదల అధికోత్పత్తిని పొందుచున్నది.
3. సంకరజాతి పల్లి పంట—పి 1—పంట కొర్ర మన భూములకు సరిపడినవి. వాటి యొక్క పంటకాలము తక్కువ 80 నుంచి 80 దినములు వర్షాభావమునకు తట్టుకొనును. రసాయనిక ఎరువులు యీ సంకర జాతి పల్లకు ఎక్కువ దోహదము నిచ్చును.

ప్రస్తుత పరిశోధన

వేరుశనగపంట రాయలసీమలో ఎక్కువగా సాగుచేయబడుచున్నది. టి. ఎం. వి. 3 అను వంగడము 135 రోజులలో పంటకు వచ్చును. అలాగే 120 రోజుల వర్షకాలము నుండి అక్టోబరు వరకు గల వర్షకాలము పంటలకు అనుకూలమైనది గిస్ ఎం. ఎ వర్షపాత పరిశోధన వలన తెలిసినది. పంటలు, రకము అను నై మధ్యకాలమునకు తగినట్లుగా ఉత్పత్తి చేయుటకు కొరకు ప్రయోగములు జరుగుచున్నవి. టి. ఎం. . 3 వేరు శనగ వంగడము యొక్క పంటకాలము ఎక్కువగుటవలన ఈ అనుకూల సమయమునకు సరిపడదు. దీని స్థానములో ప్రొద్దుతిరుగుడు పువ్వు పంటను పండించుటకు పరిశోధన జరుగుతున్నది. ఈ పంట సేద్యమునకు ఖర్చు తక్కువ. ఇవి వర్షాభావపు కాలమునకు తట్టుకొనును. రెండు ప్రొద్దుతిరుగుడు పువ్వు రకముల మీద పరిశోధన జరుగుచున్నది. అవి ఐ 68414 మరియు ఇసి 68415.

సవ్వ ధాన్యము

ఈ ప్రాంతమునకు తగిన వంగడములను పెనరలోను, ఆలచందరోను ఉత్పత్తిచేయుటకు పరిశోధన జరుగుతున్నది. ఈ పంటలు తక్కువ కాలములో పండును. సంవత్సరము నకు బహుపంటలు పండించు పద్ధతికి సరిపడును. ప్రస్తుతము హెచ్. బి. 45 పెనర వంగడము ఈ ప్రాంతములో బాగుగా పండునని ప్రయోగముల వలన తెలిసినది.

నేవంటలు

వేరుశనగ, నువ్వులు, ఆముదము, కుసుమలు మొదలగునవి మానే పంటలలో ముఖ్యమైనవి. సైసదుపరించిన పంటలలో తక్కువ కాలములో ఎక్కువ దిగుబడినిచ్చు వంగడము లను తయారు చేయుటకు పరిశోధన జరుగుచున్నది.

నేల, వ్యవసాయపద్ధతులు

రైతులలో రసాయనికపు ఎరువులను వాడుటవలన పంటలు, భూములు నష్టపడుచున్నవని అభిప్రాయ మున్నది. కాని మా పరిశోధన వల్ల మెట్ట వంగడములకు రసాయనికపు ఎరువులు వాడుట చాల అవశ్యకమని ఋజువైనది. అదియునుగాక ఇది పంటలకు తగిన బలమును, తదుపరి వేళ్ళ పెంపుదలకు చాల యుపయోగపడును. రసాయనికపు ఎరువులు వేసిన పంట పర్షాభావమునకు, ఎరువు వేయని పంటకంటే ఎక్కువగా తట్టుకొనును. పంటకు ఎంత రసాయనికపు ఎరువును వాడవలయును, ఏకాలములో వేయవలయును ప్రతి పంటకు నిర్ణయించ వలయును. నేరు శనగ, శనగ, సజ్జ, జొన్న, మరియు కొర్ర మొదలగు పంటలమీద పరిశోధన జరుగుచున్నది.

మెట్టసాగు పంటలమీద లఘు మూలవర్షముల ప్రభావ

భూసార పరీక్షలో తుత్తునాగము తక్కువగా వున్నందువలన పంట దిగుబడి తగ్గినదని కొన్ని ప్రదేశములలో ఈ సుధ్య పరిశోధన వలన తెలిసినది. భూమిలో తుత్తునాగము తక్కువగా వున్నట్లయితే పంట దిగుబడికూడ తగ్గిపోవును. తుత్తునాగము భూమిలో చేయుట వలన పంటలకు ఏవిధముగా ఉపయోగపడునో యని తెలుసుకొనుటకు ప్రయోగములు జరుగు చున్నవి.

లోతుగా సేద్యము చేయుట

ఈ ప్రాంతములోనివి ఎర్రనేలలోతుతక్కువ. సుమారు 15 సెంటిమీటర్ల వరకు వుండును. గొర్రులు, గుంటకలు సహాయముతో వ్యవసాయము జరుగుచున్నది. సాధారణసేద్యము కంటే లోతుగా దున్నుట వలన వర్షపునీరు భూమిలో బాగుగా యింకును. ప్రేళ్ళు బాగుగా పెరుగును. మామూలు సేద్యము కంటే లోతు సేద్యము ఏమైనా వుపయోగపడునేమో యని ఆముదము, వేరుశనగ, ఉలవలు, సజ్జలు మొదలగు పంటలమీద ప్రయోగములు జరుగుచున్నది.

నిరీక్షణ స్థలము నిరీక్షణ లక్షణాలు

తక్కువ కాలములో ఎక్కువ దిగుబడి నిచ్చు రకములు, సంకరజాతి వంగడములు ఉత్పత్తి చేయుట జరిగినది. అవి ఎక్కువ పంటను ఇచ్చుట వలన వ్యవసాయరంగములో మాతన ఆధ్యాయము ప్రవేశించినది.

1. ఈ రకములు బహుపంటల పద్ధతికి బాగుగా అనుకూలించును. ఈ వంగడముల వల్ల అధికోత్పత్తిని సాధించవచ్చును. మెట్ట సాగులో ఈ వంగడముల నుపయోగించి అధికోత్పత్తిని సాధించుటకు బహుపంటలు, ఒకేకాలములో ఒక పంట తరువాత మరియొక పంట వేసి దానియొక్క పరిణామమును తెలుసుకొనుటకు ప్రయోగములు జరుగుచున్నవి.
2. ఒక పంట వేసిన నెలలోజాల తరువాత మరియొక పంటను అదే పొలములో వేసి ఉత్పత్తిని పెంచవచ్చును అను అంశము మీద పరిశీలన జరుగుచున్నది.
3. ప్రధానమైన పంట, రెండవ పంట ఒకే సారివేసి పంటను అధికము చేయవచ్చునా అను అంశమును మీద పరిశోధన జరుగుచున్నది.
3. జంటపాలు పద్ధతిలోను, ఒంటిపాల పద్ధతిలోను మధ్య పంటలను వేసి పంటల దిగుబడిని అధికము చేయవచ్చునా—అను అంశము మీద గూడా పరిశోధన జరుగుచున్నది.

ఈ సైసదుపరించిన పరిశీలన లన్నియు భూమిసార పరీక్ష నిపుణుల సహాయముతోను వ్యవసాయ వాతావరణశాస్త్రజ్ఞుల సహాయముతోను జరిపించబడుచున్నవి.

—రేకులకుంటలోని మెట్టసాగు పరిశోధనాకేంద్రంలో జరుగుతున్న కృషినిగురించిన ఒక పత్రంలోని అంశాలు.

రేకుల కుంటలోని

మెట్టసాగు పరిశోధన కేంద్రంలో జరుగుతున్న కృషి

కీర్తికాయుడు లెర్మన్‌తోవ్

ప్రముఖ రష్యను కవి మిఖైల్ లెర్మన్‌తోవ్‌కు పుష్కిన్ మరణం మీద వ్రాసిన గేయంతో విశేష ఖ్యాతి వచ్చింది. అది మనమో ఆయన మరింపేమో వ్రాసివుండకపోయినా ఆయన రష్యను కవులలో అగ్రగణ్యుడుగానే పరిగణింపబడేవాడు.

1821 లో మాస్కో సమీపంలోని బరోదినోవద్ద కుటుంబోవ్ నాయకత్వాన రష్యన్ సైన్యాలు నెపోలియన్ సైన్యాల నెదుర్కొన్నాయి. రష్య భవిష్యత్తు నిర్ణయించిన ఆ యుద్ధం గురించి బరోదినో అనే దేశభక్తి గీతం వ్రాసేరు, లెర్మన్‌తోవ్. అలాగ్కటేచాలు ఆయన పేరుకూ, గీతాన్నీ శాశ్వతంగా నిలపడానికి.

జార్ ఇవాన్ నాసిల్యేవిచ్, యువకుడు పోల్టిస్కీల్, పాలిటిస్కైన పద్యకుసం కలాస్కీకోవ్‌ల గురించిన గేయకథ ఒక్కటేచాలు ఆయన పేరుకు శాశ్వతత్వం కల్పించడానికి.

మదిర్ధమైన పిశాచి గీతమో. మితిపిరి శృంగార గీతమో చాలు, ప్రపంచంలోని మరోకవులలో ఒకడుగా ఆయనకు పేరు రావడానికి.

మూరుపేషం పాటకం ఒకటే చాలు, రష్యను నాటక కళా చరిత్ర రంగాలపంతలా ప్రతిష్ఠితిగా నిలబడడానికి.

మన కాలంనాటి వీర పురుషుడు [illegible] ఒక్కటే చాలు, ఆయన పద్య రచనా [illegible] గీతం ప్రాసివుండకపోయినా [illegible] అమరత్వమైన [illegible] ఆయనకు [illegible].

కాని లెర్మన్‌తోవ్ ఈ విజ్ఞల రచనలన్నీ చేసేరు ఇవేగాక వందలాది సంఖ్యలో పద్యాలు, కావ్యాలు, నాటకాలు, వచనం వ్రాశారు. ఆయన 26 వ ఏట ద్వంద్వ యుద్ధంలో చంపివేయబడ్డారు. పుష్కిన్ మరణంలాగే ఆయన మరణం కూడా నేటికీ తీరనిలోటునే సృష్టించింది. ఆయన వ్యక్తిత్వం, ఆయన రచనలు ఇంకా ఉజ్వలంగా ప్రకాశిస్తూనే వున్నాయి. వానికి ఇంకా కాలగతి పట్టలేదు. స్థైర్యగా నిజానికి వానికిప్పుడే వెలుగు వచ్చింది. ఆయన్ని సముచితంగా అవగతం చేసుకొన్నదీ, ఆనందిస్తున్నదీ నేడే. సోవియట్ ప్రజలు ఆయన్ని ప్రేమిస్తున్నారు. పెంచుకొంటున్నారు.

* * *

మధ్య రష్యాలోని పెంజా పండలంలో లర్మాంటా గ్రామం దాని పేరు లెర్మన్‌తోవ్. గ్రామంలో ఆయన పుట్టినదిన 1814 అక్టోబరు 15 న మాస్కోలోయిలా పెంజా నుండల వాసులు ఆయన్ని తమ బిడ్డవాడనే అంటారు. దానికి కారణం వుంది. లెర్మన్‌తోవ్ అను వెలల ఆయనకు గుర్తు. ఆయనకు రెండేళ్ళు నిండగా తల్లిదండ్రులు ఆయన్ని అక్కడకు తీసుకువచ్చారు. తన మహనీయ జీవితంలో సగభాగం, పదమూడేళ్ళు అక్కడే గడిపేడు. బాల్యం, కౌమారం అమ్మమ్మ ఎలిజవేతా అర్సెన్యేవా ఎస్టేట్‌లోనే గడిచేయి. ఆయన గడిపిన చిన్నమేడ యింటి చుట్టూ లైమ్ చెట్లతోపు. చిన్న చిన్న వోక్ చెట్లతోపులున్న విశాల మైదానాలు, కొండలు, కోనల మధ్య వుంది. ఆ యిల్లు. అక్కడే ఆయన రష్యను రైతాంగం నోట రష్యను జానపద పలుకుబడును నేర్చుకొన్నారు. మహాభియం కరుడు, జార్ ఇవాన్ గురించి, దుస్సాహసులైన వోల్గా వచ్చెలు వాళ్ళని గురించి, భూస్వాములపై రైతుల తిరుగుబాట్లు నడిపిన కోసర్ నాయకులు రాజిన్, ఎమెల్యాన్ పుగా చేపల గురించీ పాటలూ, వీర గాథలూ మొదట విన్నది అక్కడనే. 1812 లో నెపోలియను స్వైన్యాలతో అనేకమంది అధ్యేస్యేవా రైతులు పోరాటంలో పాల్గొన్నారు. బరోదినో యుద్ధం గురించీ, మంటలలో భస్మమైన మాస్కో గురించీ కథలను ఆయన ఎన్నోమార్లు విన్నారు.

సున్నితములైన తల్లిచేతులు, విచారకరమైన ఏదో గీతం పాడుతూ వుండిన రాత్రి తర్కానూ తీసుకొచ్చి, వారి కుటుంబ ఆరాధన మందిరం మాళిగలో సమాధిచేశారు. వెళ్లిన కొద్ది రోజులలోనే ఆమె మరణించింది. ఇంక తండ్రిని ఎప్పుడూగాని చూడనే లేదు. ఆయన మూలంగానే తన కూతురు 21 వ యేట విషాద మృత్యువు పాలయిందని అమ్మమ్మ అభిప్రాయం. ఆమెకు అల్లుని మీద కోపం. అందుకే లెర్మన్‌తోవ్ తండ్రి త్వరలోనే తర్కానూ వదలి తులా దగ్గరగా వున్న తన చిన్న ఎస్టేట్‌కు వెళ్లిపోయేడు. లేకపోతే కుర్రవాణికి ఏగాని దక్కనివ్వనని బెదిరించింది. ఆమె మహా ఘటికురాలు. లెర్మన్‌తోవ్ తండ్రి బీదవాడు.

తండ్రిపున్నా లెర్మన్‌తోవ్ అనాథబాలుడుగనేలా పెరిగేడు. అమ్మమ్మ కాయనంటే ప్రాణం. ముద్దుచేసి చెడగొట్టింది. మాస్కోలో బోర్డింగ్ స్కూలులో చదివినా, విశ్వవిద్యాలయంలో చదివినా, ఆపైకి మిలిటరీ అకెడెమీలో చేరినప్పుడు కూడా ఆమె ఆయన వెంట వదలలేదు. ఇంక రెజిమెంటులో చేరినప్పుడు తర్కానూ తిరిగి వెళ్లింది. అక్కడ ఎన్నో పనులు చూసుకోవలసివచ్చింది. లెర్మన్‌తోవ్ సెలవులకి తానే అక్కడికి వెడుతూ వచ్చేడు.

1841 లో లెర్మన్‌తోవ్‌ను కకేషియన్ స్వైన్యాలలోకి ప్రవాసం పంపేరు. అక్కడే వ్యాతిగోర్స్కీలో ఆయన ద్వంద్వ యుద్ధంలో చంపివేయబడ్డారు. ఆయన శవాన్ని తన ఎస్టేట్‌లోనే సమాధి చెయ్యాలని అధ్యేస్యేవా కోరిక. మరునటి సంవత్సరం ఆ శరీరాన్ని తర్కానూ తీసుకొచ్చి, వారి కుటుంబ ఆరాధన మందిరం మాళిగలో సమాధిచేశారు.

ఇరాక్లీ ఆంద్రోన్నికోవ్

కుక్క గొడుగులను మాంసక్రిమి పదార్థాలు

శ్రీ వాలర్ ఫ్రోలిక్

డా. సదర్‌లాండ్

(5 వ పేజీ తరువాయి)

చిత్రసమీక్ష

రామాలయం

తెలుగు జాతీయ వాతావరణంతో నిండిన చిత్రాలు ఈ మధ్య అరుదుగా వస్తున్నాయి. గ్లామర్ అండ్ సస్పెన్స్ చిత్రాలు చూసి విసుగెత్తి ప్రేక్షకులకు రామవిజేతా వారి వస్తువారి రామాలయం మంచి రిలీఫ్ ఇవ్వగలదు. తెలుగువారి ఆచార వ్యవహారాలు, కుటుంబ జీవనం గ్రామీణ వాతావరణం మొదలయిన వాటితో ఈచిత్రం జనాకర్షణీయంగా రూపొందించబడింది. ఈనెల 22వ తేదీన విడుదలయిన ఈచిత్రం 20వ తేదీన మద్రాసు ఫిలించాంబరు థియేటరులో ప్రీవ్యూ ఇవ్వబడింది.

రామయ్య పూర్వీకులు అగ్రహారంలో రామాలయం కట్టించగా రాయుడు పూర్వీకులు ఆఆలయానికి భూములిచ్చారు. రామయ్యది ఆదర్శకుటుంబం. భార్యజానకిఉత్తమ ఇల్లాలు పిల్లలులేరు. కాని అతని తమ్ముడు గోపి భార్య రాధలో ఆ ఇల్లు కళకళలాడుతూ వుంటుంది. వారి కొక జడేద్ద కుమారుడు కూడా వున్నాడు. తోటి కోడళ్ల మధ్య ఆత్మీయత, ఆప్యాయత, ఆపేరమయినవి. రామయ్య దంపతులు ఏటా గుళ్లో సీతారాముల కళ్యాణం జరిపిస్తూ గ్రామస్థుల ప్రశంసలందుకుంటారు. ఇది రాయుడుకు కంటకమయింది. మాట పట్టింపులు, కొన్ని ఇతర సంఘటనల ఫలితంగా రాయుడుచెడుపోయాడు ధనికుడు దుష్టస్వభావం గలవాడు. కావడంతో అతన్ని అనుచరులు మరింత ముంచుకుతిన్నారు. దానికి తగ్గట్లు రామయ్య తన వెర్రెలు చిన్న పెళ్లికి ఆస్తిని రాయుడికే తాకట్టుపెట్టి పదివేలు అప్పుతెచ్చుకున్నాడు. క్రమంగా రాయుడు రామయ్య కుటుంబాన్ని చిందేశాడు. వారిలో కలతలు లేవుడు. రాధ ఈ మోసం గ్రహించి భర్తను పెంటజెట్టుకుని కొన్నాళ్ల పాటు పుట్టింటికి వెళ్లి వచ్చింది. అప్పటికి గోపి పశ్చాత్తప్తుడై మారిపోయాడు. కాని పరిస్థితులు బాగా విషమించిపోయాయి. రాయుడు కుట్రల ఫలితంగా రామయ్య తన భార్య శీలాన్ని శంకించి ఆమెను ఇంట్లోంచి వెళ్లగొట్టాడు. అంతేగాదు. ఇది సమయమని భావించిన రాయుడు గోపిపై దేవుడి నగలుదొంగిలించిన నేరం మోపి జైలుకు పంపించాడు. ఈ పరిస్థితులలో రామయ్య పెద్దలు చిన్నభర్త చంద్రం రంగంలోకి దిగాడు రాయుడికి చబుద్ధి చెప్పడానికి. జానకి మరణించింది? రాయుడికి బుద్ధి చెప్పడం జరిగిందా? ఈ విషయాలకు సమాధానాలు క్లుప్తంగా లభించగలవు.

రామయ్యగా జగ్గయ్య శాంత స్వభావాన్ని విజయవంతంగా ప్రదర్శించాడు. గోపిగా శోభన్‌బాబు, దురుసుతనాన్ని ఆవేశాన్ని ఆపేక్షిస్తూ పశ్చాత్తాపాన్ని సమపాళలో ప్రకటించగలిగాడు. రాయుడుగా ప్రభాకరరెడ్డి, ఉక్కుపు క్రౌర్యాన్ని, బాగా ప్రదర్శించాడు. గ్రామకరణంగా అవకతవకలు జరిపే పాత్రలో అల్లు రామలింగయ్య బాగా నటించ

వజ్రాలు
వజ్రాలు
వజ్రాలు
బంగారు నగలు
బంగారు నగలు
బంగారు నగలు
వెండి సామాగ్రి
వెండి సామాగ్రి
వెండి సామాగ్రి
వీకమ్‌సీ జ్యూయలర్స్
112, నేతాజీ రోడ్, మద్రాసు-1
ఫోన్ : 31406
130, మౌంట్ రోడ్, మద్రాసు-6
ఫోన్ : 86242

విశాఖ నౌకా నిర్మాణ కేంద్రంలో నిర్మించిన "విశ్వనాయక్" నౌక

నిర్ణీత కాలానికి రెండు నెలలు ముందుగానే

షిప్పింగ్ కార్పొరేషన్‌కు అందజేత

విశాఖపట్నం, అక్టోబరు 23: డ్రైడాక్ సౌకర్యం ఏర్పడిన తరువాత తొలిసారిగా హిందూస్థాన్‌నౌకానిర్మాణ కేంద్రంలో (షిప్పింగ్ యార్డ్) నిర్మించబడిన నౌక "విశ్వనాయక్" నిన్న సాయంకాలం భారత్ నౌకా వాణిజ్య సంస్థ (షిప్పింగ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)కు అప్పగించబడింది. సంస్థ తరపున సంస్థ చీఫ్ డెవలెప్‌మెంట్ మేనేజర్ శ్రీ కె. ఎస్. జి. మీనన్ నౌకను స్వీకరించారు.

ఇది యీ సంస్థకు (షిప్పింగ్ కార్పొరేషన్) హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రంలో నిర్మితం అయి యివ్వబడిన 24వ నౌక. మొత్తం యీ నౌకా నిర్మాణ కేంద్రంలో యింతవరకు 55 సరకు రవాణా నౌకలను నిర్మించారు.

ఇక్కడ నిర్మించిన నౌకలను లోగడ డ్రైడాక్ సౌకర్యం లేకపోవడంతో కలకత్తాకు తీసుకొనిపోవలసి వచ్చేది. ఈ సౌకర్యాలు యిప్పుడు విశాఖలో ఏర్పడటంతో, విశ్వనాయక్ నౌక వలన రు 2 లక్షలు ఆదా అయింది.

నిన్న సాయంకాలం యీ సందర్భంగా జరిగిన సభకు షిప్‌యార్డ్ చెయిర్మెన్ శ్రీ ఎన్. బాలకృష్ణశెట్టి మాట్లాడుతూ, విశ్వనాయక్ నౌక అనేక విషయాలలో ప్రథమ స్థానం అలంకరిస్తున్నదని పేర్కొన్నారు.

బాల్టిక్ లో అమర్చడం వలన ఈ నౌక ప్రధాన ఇంజన్ శక్తి 9 వేల బి. హెచ్. పి. నుండి 10200 బి.హెచ్. పి.కి పెరిగింది.

తత్ఫలితంగా అమెరికాకు రవుండ్‌ట్రిప్‌లో చేరేందుకు 6 రోజులు తక్కువ పడుతుంది. నౌక యజమానులకు రు 2.7 లక్షలు ఒక్కొక్క ట్రిప్పులో కలసి వస్తుంది. లోగడ నౌకలలో కోల్డ్‌స్టోరేజి స్థలం 15 వేల ఘనపుటడుగులు మాత్రమే. ఇందులో 18 వేల ఘనపుటడుగులకు పెరిగింది. నిర్ణీత కాలం కంటే రెండు నెలలు ముందుగానే యీ నౌక అందజేయబడింది.

రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటు సభ్యుల సలహా సంఘం సమావేశం ఈనెల 21న హైదరాబాదులోని జూబ్లీ హాలులో జరిగింది. శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రసంగిస్తున్న దృశ్యం.

న్యూయార్క్‌లో భారత చేనేత వస్త్రాల అమ్మకం: రవిశంకర్‌చే ప్రారంభం

న్యూయార్క్, అక్టోబరు 23: భారత చేత పనుల చేనేత వస్త్రాల కేంద్రంలో దీపావళి వ్యాతులను శ్రీ రవిశంకర్, శ్రీ జార్జి హారిసన్‌లు వెలిగించారు.

ఈ దీపావళి సందర్భంగా ఇక్కడ అమ్మకం అయ్యే వస్తువులపై లాభాలను బంగ్లాదేశ్ శరణార్థులకు పంపబడతాయి.

బంగ్లాదేశ్‌కు పరిపూర్ణ స్వేచ్ఛయే పరిష్కారమార్గం

అవామీలీగ్ కార్యవర్గం స్పష్టీకరణ: శరణార్థులను రప్పించేందుకు కృతనిశ్చయం: భారత్‌కు కృతజ్ఞత

ముజిబ్‌నగర్, అక్టోబరు 23: తూర్పు బెంగాల్ సమస్యకు బంగ్లాదేశ్ సంపూర్ణ స్వాతంత్ర్య మొక్కటే పరిష్కార మార్గమని బంగ్లాదేశ్ అవామీలీగ్ కార్యవర్గం తిరిగి స్పష్టం చేసింది.

ప్రపంచంలోని స్వేచ్ఛాప్రియ దేశాలు, శాంతికాముక దేశాలు వెంటనే బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించవలసిందిగా కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

బుధవారం నుండి బంగ్లాదేశ్ అవామీలీగ్ కార్యవర్గం సమావేశాలు ప్రారంభించింది. ఈ సమావేశాలకు తాత్కాలిక అధ్యక్షుడు సయ్యద్ నూజార్‌ల్ ఇస్లాం అధ్యక్షత వహించారు. బంగ్లాదేశ్‌లోని పరిస్థితి, విదేశీ సంబంధాలు, తదితర ముఖ్య అంశాలపై కార్యవర్గం అనేక తీర్మానాలను ఆమోదించింది.

నేటి ఉదయంతో సమావేశాలు తాత్కాలికంగా పూర్తి అయినాయి. అక్టోబర్27న సమావేశాలు తిరిగి ప్రారంభమవుతాయి.

షేక్ ముజిబుర్ రెహమాన్ విడుదల కోసం గట్టిగా ప్రయత్నంచేయవలసిందిగా ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్యసమితికి కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరిపించటానికి జనరల్ యాహ్యాఖాన్ చేస్తున్న ప్రయత్నాలను సమ్మె చేయమని కూడా కార్యవర్గం ఒక తీర్మానంలో స్పష్టం చేసింది.

బంగ్లాదేశ్ నుండి పారిపోయిన శరణార్థులందరిని తిరిగి స్వదేశానికి రప్పించాలని అవామీలీగ్, బంగ్లాదేశ్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు కార్యవర్గం స్పష్టంగా ప్రకటించింది. లక్షలాది శరణార్థులకు ఆశ్రయం యిచ్చినందుకు భారత ప్రభుత్వానికి భారత ప్రజలకు కార్యవర్గం కృతజ్ఞత తెలిపింది.

బంగ్లాదేశ్‌లో పరిస్థితి గురించి ప్రధాన మంత్రి, పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ తాజుద్దీన్ అహమ్మద్ సమర్పించిన నివేదిక గురించి కార్యవర్గం సవివరంగా చర్చ జరిపింది. కార్యవర్గంలోని మొత్తం 52 మంది సభ్యులలో 44 మంది యీ సమావేశానికి హాజరైనారు.

కొత్త కాంగ్రెస్‌లో చేరటానికి కామరాజ్ ఉత్సుకత వార్త

సాదిక్ అలీ ఖండన

న్యూఢిల్లీ, అక్టోబరు 23 : శ్రీ కామరాజ్‌తో అనేక మంది సంస్థా కాంగ్రెసు నాయకులు కొత్త కాంగ్రెసులో చేరటానికి ఉత్సుకత చూపుతున్నారన్న వార్తలను పార్టీ అధ్యక్షులు సాదిక్ అలీ ఖండించారు.

చాలాచోటులుగాఇటువంటి సందేశాలు ప్రచారం చేయబడుతున్నాయి. సంస్థా కాంగ్రెసు కార్యకర్తలలో విశ్వాసం లేకుండా చేయటానికి చేస్తున్న పని అని ఆయన అన్నారు.

అతి త్వరలో వస్తూంది!
ఉత్కంఠ కలిగించే వస్తువు త్వరలో!

జాగర్ ప్రొడక్షన్స్
ఖోజ్
(ఈస్ట్‌మన్ కలర్)
శత్రుఘ్నసిన్హా, నరీదాజలాల్,
జయశ్రీ. టి., కె. యన్. సింగ్,
దీపక్ కుమార్, మెహమూద్ జా.
సంగీతం:ఉషాఖన్నా,దర్శకత్వం:జాగర్‌బెనర్జీ
ఆంధ్ర : ఎస్. ఎస్. ఫిలిమ్స్
సీడెడ్ : జయశ్రీ ఫిలిమ్స్

తన్త్ర చికిత్స లేకుండా విశ్రాంతి పొందగలరు

డా. రాయ్

అలసినత మరియు అనేక విధములుగ సాధారణమైన మందులను తీసుకొనుటవలన బబ్బు నయముగాక విసుగుచెందిన యెడల వెంటనే 20 సంవత్సరాల అనుభవంతో ప్రఖ్యాతిగాంచిన డా. రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డ్) వెక్సు స్పెషలిస్టు (గుప్తరోగముల స్పెషలిస్టు)మనంత్రవేదించి మీ జీవితమును సుఖవంతం చేసుకొనుడు.

వరములయొక్క అలసినత మందువల్లనే కాక విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడా బాగుచేయబడును. దీనివలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయం :
ఉదయం గం. 8—00 నుండి మ. 1—00
సాయంత్రం గం. 4—00 నుండి రా:9—30

రాయ్ మెడికల్ హాల్
BRANCH OFFICE
మొదటి అంతస్తు,
గాంధినగర్,
(అంకార్‌టాకీస్ ఎదుట),
విజయవాడ 3

HEAD OFFICE
మొదటి అంతస్తు,
పెయింట్ మేరీస్ రోడ్,
మహేశ్ టాకీస్ వద్ద,
సికిందరాబాద్ (ఎ. పి.)
ఫోన్ : 72184.



టివియస్ రిట్రెడింగ్
మీ టైరులకు సరికొత్త కళ
సరికొత్త మనుగడ
ఇస్తుంది

టివియస్ రిట్రెడింగు బాగా అందంగా వుంటాయి—కాని రిట్రెడింగులో మేము తీసుకొనే శ్రద్ధ జాగ్రత్త దానిని అందగించ లేయటానికే కాదు, విశిష్టతమమైన పనితనముతో అరనపు మైలేజినిచ్చి లాభదాయకంగా వుంటుంది.

మీరు మాకు ఇచ్చే ప్రతి పైరూకూడా క్రిడ్‌ను వదులుచేసే ఇనుక రేణువులు ఇతర బాహ్య పదార్థాలు లేకుండా జాగ్రత్తగా రెండుసార్లు పరీక్ష చేయబడుతుంది. టివియస్ సంస్థలో మంది అర్హతలను పొందిన సాంకేతిక నైపుణ్యాలు ఆత్యాధునికమైన మెషినులమీద పనిచేస్తారు. ఇది మీకు తెలుసా? బాగా మన్నబానికి టివియస్ క్యామెల్ బ్యాక్‌ను తయారుతేసుకుంటారు. స్వంతంగా తయారుచేసుకుంటారు.

టివియస్ రిట్రెడ్డులు ఇతరవాటికంటే మీరు వెచ్చించే ప్రతి ఒక్క రూపాయికి అధికంగా మైలేజినిస్తాయి.

భారతదేశంలో పెద్ద రిట్రెడ్ వ్యాపారస్థులు.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
బెంగుళూరు-కోయంబత్తూరు-మదురై-పాండిచేరి-
మదురాంతకం-పుదుక్కోట్టై-సేలం-
శ్రీరంగరాజపురం-తిరువన్నామలై-విజయవాడ

TVS మీకు టివియస్‌ను వాడమనమని చెప్తున్నారు

అక్టోబర్ 29 విడుదల!

మీరెవరైనాసరే, ఎక్కడున్నాసరే, మీరు ఈ చిత్రంలో పాత్రులే
ఈ ఉదాత్త కుటుంబగాథ మీది.

నాగిరెడ్డి - చక్రపాణి సమర్పించు విజయా ఇంటర్‌నేషనల్ వారి

ఘర్ ఘర్ కి కహాని
(ఇంటింటికథ)
ఈస్ట్‌మన్ కలర్
(హిందీ)

దర్శకత్వం: టి.ప్రకాశరావు సంగీతం: కళ్యాణ్‌జీ-ఆనంద్‌జీ